సాక్షి 24|7
వికారాబాద్
గురువారం 31-8-2017



నిప్పంటించుకున్న అయూబ్‌ఖాన్ (ఇన్‌సెట్‌లో) ఫైల్ ఫొటో

కలకలం!

మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్ నాయకుడి ఆత్మహత్యాయత్నం

- ఉద్యమకారులకు గుర్తింపు లేదంటూ మనస్తాపం..
- ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్న అయూబ్‌ఖాన్
- పరిస్థితి విషమం.. హైదరాబాద్‌కు తరలింపు
- పలుచోట్ల మంత్రికి వ్యతిరేకంగా నిరసనలు
- ఉద్యమకారులను విస్మరిస్తున్నారంటూ ఆగ్రహం

తాండూరు: ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న టీఆర్‌ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం తాండూరులో కలకలం రేగింది. అదీ స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో చేయడంతో అక్కడున్న వారు నిర్ఘాంతపోయారు. బుధవారం టీఆర్‌ఎస్ పట్టణ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మాట్లాడారు. తాను పార్టీకి ఎనలేని సేవలు చేసినా.. సరైన గుర్తింపు లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పార్టీలో చేరిన వారికి మంత్రి ప్రాధాన్యం ఇస్తున్నారని, తనలాంటి ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని తెలిపారు. అనంతరం ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెంటనే అతడిని హైదరాబాద్‌కు తరలించారు.



కాలిన గాయాలతో అయూబ్‌ఖాన్

ద్రోహులకే పదవులు..

ఉద్యమకారులను విస్మరించి తెలంగాణ ద్రోహులుగా ముద్రపడిన వారికి మంత్రి మహేందర్‌రెడ్డి పార్టీ పదవులు కట్టబెట్టడంపై విమర్శలు

మిగతా 2వ పేజీలో ▶

మంత్రి ఇంటి ఎదుట భారీ బందోబస్తు

తాండూరులోని మంత్రి మహేందర్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉద్యమకారులు మంత్రి ఇంటిని ముట్టడిస్తారన్న సమాచారం మేరకు పోలీసులు ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. కాగా.. పట్టణంలోని అంబేడ్కర్‌చౌక్, ఇందిరాచౌక్‌తో పాటు పలు ప్రధాన కూడల్లో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎస్పీ అన్నపూర్ణ తాండూరుకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.



మిషన్ భగీరథ పనుల పురోగతిని సమీక్షిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

సకాలంలో పూర్తిచేయాలి

- రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- నిర్ణీత సమయానికే ఇంటింటికీ తాగునీరు
- కాంట్రాక్టర్ల పనితీరుపై తీవ్ర అసంతృప్తి
- భగీరథ పనులపై అధికారులతో సమీక్ష

సాక్షి, వికారాబాద్: మిషన్ భగీరథ పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసి ఇంటింటికీ నీళ్లిచ్చే విధంగా అధికారులు వేగం పెంచాలని రాష్ట్ర రవాణాశాఖమంత్రి మహేందర్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం అధికారులతో మిషన్ భగీరథ పనులపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గాలవారీగా పనుల పురోగతిపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నూతన సంవత్సర కానుకగా వచ్చేఏడాది జనవరిలో ఇంటింటికీ తాగునీటిని అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవలే

మిగతా 2వ పేజీలో ▶

రైతు సమితి కమిటీలన్నీ అధికార పార్టీకే!

- కసరత్తు ప్రారంభించిన టీఆర్‌ఎస్ నేతలు
- చర్చల పేరుతో సమావేశాలు
- కమిటీ ఏర్పాటులో అధికారుల పాత్ర నిల్
- ‘ఆదర్శ రైతు’ను గుర్తుకు తెస్తున్న ప్రక్రియ
- వీరి కనుసన్నల్లోనే.. ఎకరాకు రూ.8 వేలు..



రాజకీయ చతురతలో తనకు తానే సాటి నిరూపించుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్.. ప్రస్తుతం రైతు సమితులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి తద్వారా ఎన్నికల నాటికి లబ్ధిపొందాలని వ్యూహాన్ని రచించారు. ఇందులో భాగంగానే.. అన్నదాతలను ఓట్ల రూపంలో మార్చుకునేందుకు సమితుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే వ్యవసాయ సీజన్ నుంచి రైతులకు ఎకరాకు రూ. 8 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఈ సమితులను అడ్డుపెట్టుకొని ఓట్లు పొందాలని ఇటీవల జరుగుతున్న పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి.

రాజకీయ రంగు!

సాక్షి, వికారాబాద్:

ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయాలనుకుంటున్న రైతు సమన్వయ సమితులకు రాజకీయ రంగు అంటుకుంది. ఈ సమితుల నియామకం నామినేటెడ్ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని నిర్ణయించటమే ఇందుకు కారణం. ప్రభుత్వం సమన్వయ సమితుల ఏర్పాటును సూత్రప్రాయంగా అంగీకరించడంతో ఎవరెవరికి స్థానం కల్పించాలనే విషయంలో కసరత్తు ప్రారంభమైంది. ప్రభుత్వం రైతులకు వచ్చే ఏడాది నుంచి ఇవ్వాలనుకుంటున్న ఎకరానికి రూ.8 వేల ఆర్థిక సాయం పంపిణీలో ఈ సమితుల పాత్ర కీలకం కానుంది. రైతుల ఎంపిక మొదలు.. డబ్బులు పంపిణీ వరకు ఈ సమితుల సమక్షంలో జరపడం ద్వారా మరో ఏడాదిన్నర కాలంలో జరగనున్న శాసనసభ, పార్లమెంటు సాధారణ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పకనే చెబుతోంది. కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల రాజకీయ నిరుద్యోగుల కోసమే ఆదర్శరైతు వ్యవస్థ తెచ్చారంటూ అధికారం చేపట్టిన అనంతరం దాన్ని రద్దు చేసిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం.. రైతు సమన్వయ కమిటీలను అదే రీతిలో నియమించాలని

మిగతా 2వ పేజీలో ▶

గంజాయ్ ఎక్స్‌ప్రెస్

మినీ FOCUS

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగు తోంది. భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి నిత్యం తరలుతోంది.

వివరాలు 9లో

నాడి చూసి వైద్యమందించడమే ఉత్తమం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సుబ్బారావు, రమేష్‌రెడ్డి

హైదరాబాద్‌: బాధితుల నాడి చూసి వైద్యమందించడమే ఉత్తమ విధానమని పద్మశ్రీ గ్రహీత, నిమ్స్‌ మాజీ డైరెక్టర్‌ డాక్టర్‌ కాకర్ల సుబ్బారావు అన్నారు. సికింద్రాబాద్‌ గాంధీ మెడికల్‌ కళాశాలలో 2013 బ్యాచ్‌ వైద్య విద్యార్థులు ఏర్పాటు చేసిన 'ఏజిస్‌–2017' సింపోజియాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే వృత్తిపై అంకితభావం పెంపొందించుకోవాలని సూచించారు. చిత్తశుద్ధితో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. గాంధీ విద్యార్థులు ఇంటర్‌ మెడికల్‌ సింపోజియం ఏర్పాటు చేయడం అభినందనీయమని డీఎంఈ రమేష్‌రెడ్డి అన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సింపోజియంలో వైద్య విద్యకు సంబంధించిన 54 స్టాళ్లు ఏర్పాటు చేశారు. మెడిసిన్‌, సర్జరీ, వేస్ట్‌ మేనేజ్‌మెంట్‌, పిడియాట్రిక్‌, రేడియాలజీ, మైక్రో బయోలజీ, స్నేక్‌ అండ్‌ లాడర్‌, ట్రెజర్‌హంట్‌ తదితర ఇందులో చేర్చారు. విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు సింపోజియాలు ఉపయుక్తంగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌ బీవీస్వీ మంజుల, సూపరింటెండెంట్‌ శ్రవణ్‌కుమార్‌ పాల్గొన్నారు.

జమున.. మహానటి

హైదరాబాద్‌: సినీ రంగంలో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జమున.. మహానటి అని తమిళనాడు మాజీ గవర్నర్‌ కె.రోశయ్య కొనియాడారు. కిన్నెర ఆర్ట్‌ థియేటర్స్‌ ఆధ్వర్యంలో బుధవారం త్యాగరాయ గానసభలో జమున జన్మదిన వే డుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య.. జమునను ఘనంగా సత్కరిం చారు. ఆయన మాట్లాడుతూ.. జమున సమాజ సేవలోనూ ముందున్నారన్నారు. సభకు అధ్యక్షత వహించిన సారపల్లి కొండలరావు మాట్లాడుతూ.. జమున తన నటనతో ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారన్నారు.



జమునను సత్కరిస్తున్న రోశయ్య

సకాలంలో పూర్తిచేయాలి

▶ మొదటి పేజీ తరువాయి

ప్రకటించారని గుర్తుచేశారు. ఇందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు పనులను పూర్తిచేయాలని సూచించారు. తాను క్షేత్రస్థాయిలో స్వయంగా పనులను పరిశీలిస్తానని చెప్పారు. పనులను పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, సీఎం కేసీఆర్‌ ఈ విషయంలో శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను బాధ్యులను చేస్తున్నారని చెప్పారు.

పనుల పురోగతిపై మంత్రి తీవ్ర అసంతృప్తి

నియోజకవర్గాల వారీగా మిషన్‌ భగీరథ పనులను సమీక్షించిన మంత్రి మహేందర్‌రెడ్డి జరుగుతున్న తీరుపై తీవ్రఅసంతృప్తి వ్యక్తంచేశారు. ముఖ్యంగా కొడంగల్‌ నియోజకవర్గంలో పనులు నిదానంగా జరుగుతున్నాయని, ఇలా అయితే లక్ష్యాన్ని ఎలా చేరుకుంటామంటూ నీటిపారుదల శాఖ అధికారులపై ఒకింత అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఓహెచ్‌ఎస్‌ఆర్‌ నిర్మాణ పనులు (ఓవర్‌ హెడ్‌ సర్వీస్‌ రిజర్వాయర్లు) నిదానంగా సాగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్‌ చివరి నాటికి మెయిన్‌ గ్రిడ్‌తో ఆవాసాల ట్యాంకుల వరకు నీరు చేరేలా పనుల పురోగతి ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు సైతం క్షేత్రస్థాయిలో పనులు జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దు : కలెక్టర్‌

మిషన్‌ భగీరథ పనులు చేపడుతున్న క్రమంలో ఆర్‌అండ్‌బీ, టెలీ కమ్యూనికేషన్‌, విద్యుత్‌, తదితర పనులకు ఆటంకం కలుగుతోందని, దీని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌ దివ్య తెలిపారు. భగీరథ పనులను పూర్తి చేస్తున్న క్రమంలో ఎక్కడైతే ఆటంకం ఏర్పడిందో ఆ పనులను సైతం వెంటనే పునరుద్ధరించడానికి, మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులను కూడా సంబంధిత కాంట్రాక్టర్లతోనే చేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరావు, జిల్లా రెవెన్యూ అధికారి సంధ్యారాణి, నీటిపారుదలశాఖ ఎస్‌ఈ ఆంజనేయులు, సంబంధిత శాఖ డీఈఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

కలకలం!

▶ మొదటి పేజీ తరువాయి

వ్యక్తమవుతున్నాయి. నామినేటెడ్‌ పదవుల జాతరలో సైతం ఉద్యమకారులకు ఇవ్వకుండా మంత్రి అనుచరులకు కట్టబెట్టడంపై ఉద్యమ కారుల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది.

ఇన్నాళ్లూ నివురుగప్పిన నిప్పులా ఉన్న ఈ వ్యతిరేకత.. అయూబ్‌ఖాన్‌ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం ద్వారా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన అనంతరం పలువురు ఉద్యమకారులు మంత్రి తీరుపై విమర్శలు కూడా చేశారు. కోట్‌పల్లి గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్‌ నాయకులు ఏకంగా మంత్రి తీరుపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు.

ఎంపీ కవిత చెప్పిన..

ఇటీవల నిజామాబాద్‌ ఎంపీ, సీఎం కేసీఆర్‌ కుమార్తె కల్వకుంట్ల కవిత ఇటీవల తాండూరుకు వచ్చిన సమయంలో ఉద్యమకారులతో కలిసి మంత్రి పనిచేస్తున్నారని ప్రకటించారు. అయితే ఈ ప్రకటన చేసి నాలుగు రోజులకే పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం పట్టణంలో చర్చనీయాంశమైంది. ప్రకటనలకే ప్రభుత్వం ఉద్యమకారుల పేర్లను ప్రస్తావిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో వారికి సరైన గుర్తింపు ఇవ్వడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

లారీ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో రాస్తారోకో

తెలంగాణ ఉద్యమకారుడు, టీఆర్‌ఎస్‌ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో మైనార్టీ నాయకులు, లారీ అసోసియేషన్‌ నాయకులు ధర్నా నిర్వహించారు. పట్టణంలోని ఆలిషాన్‌ హోటల్‌ ఎదుట రాస్తారోకో చేపట్టారు. దీంతో తాండూరు – హైదరాబాద్‌ మార్గంలో అరగంట పాటు వాహనాలు నిలిచిపోయాయి.





తాండూరులోని మంత్రి నివాసం వద్ద పోలీసులు బందోబస్తు, ధారూరులో టైర్లు కాలుస్తూ నిరసన

ధారూరులో..

అయూబ్‌ఖాన్‌ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంపై బుధవారం రాత్రి ధారూరు పలువురు మైనార్టీలు ధర్నా నిర్వహించారు. దీంతో తాండూరు – హైదరాబాద్‌ ప్రధాన రోడ్డుపై వాహనాలు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్‌ నాయకుడు ఆశం మాట్లాడుతూ టీఆర్‌ఎస్‌ ప్రభుత్వంలో మైనారిటీలకు తగిన గుర్తింపు, న్యాయం జరగడం లేదన్నారు. ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్‌ చేస్తూ.. ధారూరు బస్టాండు వద్ద ప్రధాన రోడ్డుపై టైర్లను తగలబెట్టారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ అంజయ్య సిబ్బందితో అక్కడి చేరుకుని నిరసనకారులను చెదరగొట్టారు.

ఉద్యమద్రోహులను వెనకేసుకొస్తున్న మంత్రి

అంబేడ్కర్‌ చౌక్‌ వద్ద ఉద్యమకారుల నిరసన

కరన్‌కోట్‌(తాండూరు): ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన ఉద్యమకారులను మరిచి.. ఏనాడూ ఉద్యమం చేయాని వారిని మంత్రి మహేందర్‌రెడ్డి వెనక తిప్పుకొంటున్నారని పలువురు ఆరోపించారు. బుధవారం రాత్రి ఉద్యమకారులు నాగేందర్‌గౌడ్‌, వెంకటాచారి, దత్తాత్రేయ, భాను, మొయిజ్‌, రఘునందన్‌తో పాటు పలువురు అంబేడ్కర్‌ చౌక్‌ వద్ద తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యమం చేసి రాష్ట్రం సాధిస్తే తాండూరులో ఉద్యమ ముఖం ఎరుగని నాయకులు పార్టీలో హల్‌చల్‌ చేస్తున్నారన్నారు. ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న టీఆర్‌ఎస్‌ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌ మనస్తాపం చెంది ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడని చెప్పారు. ఆయూబ్‌ఖాన్‌కు ఏమైనా జరిగితే మంత్రి బాధ్యత వహించాలని వారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాండూరు రూరల్‌ సీఐ సైదిరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



తాండూరు: అంబేడ్కర్‌ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులు

సంయమనం పాటించండి..

తెలంగాణ రాష్ట్రంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారులు సంయమనం పాటించాలని టీఆర్‌ఎస్‌ రాష్ట్ర కార్యదర్శి పైలెట్‌ రోహిత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయూబ్‌ఖాన్‌ ఆత్మహత్యయత్నం తనను ఎంతో బాధ కలిగించిందని తెలిపారు. త్వరగా ఆయన కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు.

రాజకీయ రంగు!

▶ మొదటి పేజీ తరువాయి

కుట్రపన్నుతున్నారని పలుపార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరోపిస్తున్నారు.

కసరత్తు షురూ..

టీఆర్‌ఎస్‌ అధిష్టానం ఇప్పటికే నియోజకవర్గ ఇన్‌చార్జులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు రైతు సమన్వయ సమితుల ఏర్పాటు విషయంలో దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, ఎమ్మెల్యేలు, అధికార పార్టీకి చెందిన ఇతర కీలక నేతలు ఇప్పటికే రంగంలోకి దిగారు. రైతు సమస్యలపై చర్చిస్తున్నామంటూ సమావేశాలు ఏర్పాటు చేస్తున్న నేతలు సమన్వయ సమితుల్లో ఎవరెవరు ఉండాలనే విషయంపై చర్చిస్తున్నారు.

కీలకం కానున్న సమితులు

వచ్చే వ్యవసాయ సీజన్‌ నుంచి రైతులకు ఎకరాకు రూ. 8 వేల సాయాన్ని ఓట్ల రూపంలో లబ్ధి పొందేందుకు ఈ రైతు సమితులు ఏర్పాటు చేస్తున్నట్లు ఇటీవల జరుగుతున్న పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. డబ్బులు నేరుగా అధికార యంత్రాంగం ద్వారా పంపిణీ చేస్తే.. ఆశించిన ఫలితం రాదని భావించిన టీఆర్‌ఎస్‌ అధినాయకత్వం.. తమ అనుయాయులతో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. రైతులకు ఆసరా రూపంలో ఇస్తున్న డబ్బులకు ప్రయోజనం ఓట్ల రూపంలో రాబట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

రాజకీయాలకతీతంగా ఉండాలి..



రాజకీయాలకు అతీతంగా రైతు సమితులను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం రైతు కమిటీలను గులాబీ మయం చేయాలని చూస్తున్నట్లు ఇటీవల జరుగుతున్న పరిణామాల ద్వారా స్పష్టమవుతోంది. ప్రభుత్వం ఇచ్చిన జీఓలో కూడా కమిటీల ఏర్పాటుకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్‌ మంత్రి మహేందర్‌రెడ్డిని నియమించినట్లు మాత్రమే సమాచారం ఉంది. కమిటీల ఎంపికలో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల ప్రమేయాన్ని ఎక్కడా ప్రస్తావించ లేదు. ఎంపికకు మార్గదర్శకాలను కూడా జీఓలో పొందుపరచలేదు. కమిటీల్లో వ్యవసాయంపై అనుభవం, ఆదర్శ రైతులను నియమిస్తే ప్రయోజనం ఉంటుంది. – టీఆర్‌ఆర్‌, ఎమ్మెల్యే

అసలైన రైతులకే కమిటీల్లో స్థానం



రైతులకు అన్ని విషయాల్లో అవగాహన కల్పించడానికి ప్రభుత్వం రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేస్తోంది. ఇందులో నిజమైన, అనుభవం కలిగిన రైతులకు ప్రాధాన్యత నివ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. రైతు సమన్వయ కమిటీలు ఎలా ఉండాలి, వాటి పనితీరు, రైతులకు ఏవిధంగా ఉపయోగపడతాయనే విషయాల్లోనే పార్టీ తరఫున తాము రైతులకు అవగాహన మాత్రమే కల్పిస్తున్నాం. అంతేగాని అధికార పార్టీ వారిని నియమించడానికి కాదనే విషయాన్ని గమనించాలి.
– కొప్పుల హరీశ్వర్‌రెడ్డి, టీఆర్‌ఎస్‌ పొలిట్‌ బ్యూరో సభ్యుడు

బిల్లు అడిగితే దాడి చేశారు



ఎస్ఐ కృష్ణకు ఫిర్యాదు చేస్తున్న ఏఈ, ఏడీ తదితరులు

- కరెంట్ బిల్లు చెల్లించాలని కోరితే ఏఈపై దాడి చేసిన తండ్రీకొడుకులు
- పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

పరిగి: విద్యుత్ బిల్లు చెల్లించాలని అడిగిన ట్రాన్స్‌కో ఏఈపై ఓ వ్యక్తి తన ఇద్దరు కొడుకులతో కలిసి దాడి చేశాడు. ఈ సంఘటన పరిగిలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత ఏఈ తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి ఖాన్ కాలనీకి చెందిన ఎండీ ఆశం తన ఇంటి విద్యుత్ మీటర్ తిరగకుండా చేసి విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డాడనే అభియోగంపై గతంలో విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు. దానికి సంబంధించి అతడు వినియోగించిన విద్యుత్ మీటర్ ల్యాబ్‌కు పంపించారు. పరీక్షల అనంతరం మీటర్ తిరగకుండా చేసి రూ. 1.25 లక్షల విలువ చేసే కరెంటు అదనంగా వినియోగించారని పేర్కొంటూ.. సదరు మొత్తం చెల్లించాలని తేల్చారు. ఈమేరకు ఆశంకు నోటీసులు జారీ చేశారు. అతడు స్పందించకపోవటంతో బుధవారం పరిగి విద్యుత్ ఏఈ రాంచంద్రయ్య తన సిబ్బందితో కలిసి ఆశం ఇంటికి వెళ్లాడు. డబ్బులు చెల్లించాలని సూచించారు. అందుకు నిరాకరించటంతో కరెంటు కనెక్షన్ కట్ చేసి ఆ పక్కనే ఉన్న మరో ఇంటికి బిల్లుల కోసం వెళ్లారు. అంతలో వెనకాల నుంచి వచ్చిన ఆశంతోపాటు అతడి ఇద్దరు కుమారులు తనపై దాడి చేసి కొట్టారని, కాళ్లతో తన్నారని ఏఈ రాంచంద్రయ్య తెలిపారు. తనను కులం పేరుతో దూషించారని చెప్పారు. అనంతరం ఆయన తన సిబ్బంది, ఏడీ రాంబాబుతో కలిసి ఎస్ఐ కృష్ణకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు. విధులకు ఆటంకం కలిగించడంతో పాటు కులంపేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అయితే, కొందరు నాయకులు ట్రాన్స్‌కో ఏఈకి ఫోన్ చేసి రాజీ కుదుర్చుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నట్లు సమాచారం.

మూఢనమ్మకాల తీరుపై నిగ్గు తేల్చిన ఎస్ఎస్ఎఫ్



అవగాహన కల్పిస్తున్న నాస్తిక సంఘం నాయకులు

కొందుర్గు(షాద్‌నగర్): విద్యార్థులు బాల్యం నుంచే ప్రశ్నించే అలవాటు నేర్చుకోవాలని ఎస్ఎస్ఎఫ్(సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్) జాతీయ సమన్వయకర్త బైరి నరేష్ సూచించారు. బుధవారం మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆర్టిస్టు అసోసియేషన్, భారత నాస్తిక సమాజం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త బైరి నరేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సైన్స్ విషయాలను మెలకువలను వివరించారు. మూఢ నమ్మకాలపై పలు ఆసక్తికర సన్నివేశాలను చేసి చూపించారు. దెయ్యాన్ని బంధించడం, నీళ్లను పెట్రోల్ చేయడం, ఇసుక కాయిన్స్, పచ్చగడ్డి మండించడం, నాలుకకు శూలంతో కుచ్చుకోవడం వెనకున్న మెలకువలపై అవగాహన కల్పించారు. నాస్తిక్ రాకేష్, బైరి అచ్చుత్, పల్లె ప్రశాంత్ బృందం వివరించారు.

అడ్రస్ చూసి.. పార్శిల్ తెరిచి.. షూలో దాచి

అమెజాన్ గోదాం నుంచి సెల్‌ఫోన్లు మాయం ● సీసీ టీవీ పుటేజీ తో నిందితుడి పట్టివేత

శంషాబాద్ రూరల్(రాజేంద్రనగర్): పని చేసే కంపెనీకే కన్నం వేసిన ఓ ఘనుడుని పోలీసులు అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపారు. ఈ సంఘటన బుధవారం శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అహ్మద్ పాషా తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామంజాపూర్‌తండా వాసి ఆంగోతు నర్సింహ(20) రషీద్‌గూడ సమీపంలో ఉన్న మహీంద్ర లాజిస్టిక్ కంపెనీ గోదాంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ గోదాంలో అమెజాన్ కంపెనీకి చెందిన వివిధ రకాల వస్తువులను భద్రపరుస్తారు. ఆన్‌లైన్‌లో ఆర్డరు చేసిన వారికి ఇక్కడి నుంచే వాటిని సరఫరా చేస్తుంటారు. చిరునామాల ఆధారంగా గోదాంలోని వస్తువులను వేరు చేసే పనిని నర్సింహకు అప్పగించారు. ఇతను గోదాంలోని పార్శిళ్లను అనుమానం రాకుండా తెరిచి దొంగిలిస్తున్నాడు. పార్శిళ్లలో ఉన్న సెల్‌ఫోన్‌లను షూలో దాచి అపహరిస్తున్నాడు. ఈ నెల 23న గోదాం నుంచి రెండు సెల్‌ఫోన్‌లు మాయమైనట్లు గుర్తించిన గోదాం నిర్వాహకులు సీసీ పుటేజీలను పరిశీలించారు.

అందులో నర్సింహ సెల్‌ఫోన్‌లు దొంగిలించినట్లు స్పష్టంగా కనిపించడంతో మరుసటి రోజు దీనిపై శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు లో భాగంగా నర్సింహను అదుపులోకి తీసుకుని విచారించగా.. మొత్తం 6 సెల్‌ఫోన్‌లు దొంగలించినట్లు అంగీకరించాడు. అతని వద్ద రూ.50 వేల విలువ చేసే ఆరు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు బుధవారం రిమాండ్‌కు పంపారు.

అడవిపందిని ఢీకొన్న బైకు

- తీవ్రంగా గాయపడి వ్యక్తి దుర్మరణం
- విధుల నుంచి ఇంటికి వెళ్తూ కానరాని లోకాలకు



దేవయ్య మృతదేహం

నవాబుపేట(వికారాబాద్): బైకు అడవిపందిని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని ఎక్‌మామిడి గ్రామంలో చోటు చేసుకుంది. మృతుడి కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన పెద్దమాల దేవయ్య(46) రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈక్రమంలో అతడు రోజు మాదిరిగానే మంగళవారం రాత్రి విధులు ముగించుకొని 9 గంటలకు తన బైకుపై స్వగ్రామానికి వస్తున్నాడు. ఈక్రమంలో మండల పరిధిలోని కేశవపల్లి తండా సమీపంలోకి రాగానే ఓ అడవిపంది వేగంగా వెళ్తున్న బైకుకు అడ్డం రావడంతో వాహనం అదుపుతప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దేవయ్యను స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం 108 వాహనంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య కోసం అక్కడి నుంచి నగరంలోని గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించి బుధవారం ఉదయం దేవయ్య మృతి చెందాడు.

మృతుడికి భార్య స్వరూప, కొడుకు సురేష్ ఉన్నారు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న దేవయ్య మృతి చెందడంతో భార్యాపిల్లలు, కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. ఈమేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శంకరయ్య తెలిపారు.

అడవిపందుల దాడిలో పంట ధ్వంసం

వివరాలు సేకరించిన ఆర్ఐ అనిత



పందులు ధ్వంసం చేసిన పంటను చూపిస్తున్న రైతు

బొంరాస్‌పేట(కొడంగల్): అడవిపందుల దాడిలో పంటలు ధ్వంసమయ్యాయి. బుధవారం ఆర్ఐ అనిత పంటలను పరిశీలించి వివరాలు సేకరించారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని దుద్యాల గ్రామానికి చెందిన రైతులు మాసుల చిన్నసాయన్న, ఎల్లమ్మ, అనంతయ్య, రాములు, శకనప్ప తదితరులు కంది, మొక్కజొన్న పంటలు సాగుచేశారు. వీరి పంటలపై మంగళవారం రాత్రి అడవిపందులు దాడి చేసి ధ్వంసం చేశాయి. సర్కార్ తమను ఆదుకోవాలని బాధితులు కోరారు. ఆర్ఐ అనిత బుధవారం ధ్వంసమైన పంటలను పరిశీలించారు. దీంతోపాటు, మెట్లకుంటలో పలువురు రైతుల మొక్కజొన్న పంటలను అడవివిపందులు నాశనం చేశాయి. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆర్ఐ అనిత పేర్కొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల ధర్నా



డిపో ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

అనంతగిరి(వికారాబాద్): బస్సులు సమయపాలన పాటించకపోవడంతో కళాశాలలు, పాఠశాలల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు బుధవారం వికారాబాద్ బస్ డిపో ఎదుట ధర్నా చేశారు. బస్సులు సమయానికి నడపాలని ఈ సందర్భంగా విద్యార్థులు డిమాండ్ చేశారు. అరకొర బస్సులతో ప్రయాణం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థులకు సరిపడు ట్రిప్పులు నడిపి సమస్య పరిష్కరించాలని కోరారు. అధికారుల హామీతో విద్యార్థులు శాంతించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

నేడు నగరానికి సుహాసినిరెడ్డి మృతదేహం



సుహాసినిరెడ్డి (ఫైల్)

మణికొండ: అమెరికాలో కారు ప్రమాదంలో మృతిచెందిన సుహాసినిరెడ్డి(35) మృతదేహం గురువారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకోనుంది. గత గురువారం అమెరికాలోని ఫ్లోరిడా సిటీలో కారు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమె భర్త ఆర్. సురేశ్ రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తూ కొంతకాలంగా అక్కడే స్థిరపడ్డారు. ఆమెకు కుమారుడు సుచీర్‌రెడ్డి(7) ఉన్నాడు. మృతదేహం రాత్రి 10గంటల వరకు గండిపేట మండలం, బండ్లగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కాళీ మందిర్ వద్ద వారి స్వగృహానికి చేరుకుంటుందని, శుక్రవారం ఉదయం 10గంటలకు లంగర్‌హౌస్‌లోని సంగంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆమె తండ్రి మహేందర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

32.0°/22.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర


W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్ట్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్ట్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు



మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా



ఈ వారం వ్యవసాయ సూచనలు

పంటలో తెగుళ్లను నివారించండి

పత్తి :



ఎండుతెగులు:

- ఆగస్టు నెల మొదటి పక్షంలో నెలకొన్న బెట్ట వాతావరణ పరిస్థితులు మరియు తర్వాత మూడో వారంలో అకస్మాత్తుగా కురిసిన అధిక వర్షాలకు రాష్ట్రంలో చాలాచోట్ల పత్తి పంటలో ఎండు తెగులు లేదా వడలు తెగులు ఆశించి మొక్కలు అక్కడక్కడా గుంపులుగా వడలిపోయి ఎండిపోవడం, ఆకు రాల్చడం మరియు కొన్నిచోట్ల చనిపోవడం జరుగుతుంది.
- చాలాసార్లు వేరు వ్యవస్థ బాగున్నప్పటికీ ఇలా వడలిపోవడం జరుగుతుంది. దీనిని పారావిల్ట్ అంటారు. ఇది సాధారణంగా దీర్ఘకాలం బెట్ట ఉన్నప్పుడు, ఎక్కువ కాలం అధిక వర్షాలు కురిసినప్పుడు, ముఖ్యంగా దీర్ఘకాలిక బెట్ట తర్వాత అకస్మాత్తుగా ఇలా వర్షాలు కురిసినప్పుడు ఇలా జరుగుతుంది. కాబట్టి చేనులో అక్కడక్కడా మొక్కలు వడలడం గమనించిన వెంటనే ఈ చర్యలు చేపట్టాలి.
- వడలిన మొక్కల చుట్టూ, వాటి చుట్టూ ఉన్న మొక్కల చుట్టూ మొక్కల వేరు వ్యవస్థ తడిచేలా భూమిని మందు ద్రావణంతో (అనగా 30 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ మరియు 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ 10 లీటర్ల నీటికి కలిపి) బాగా తడపాలి. వారం రోజుల వ్యవధిలో మళ్లీ బావిస్టిన్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్కల చుట్టూ తడపాలి.
- పాక్షికంగా వడలినవి తిరిగి కొంతవరకు మంచిగా అయ్యే అవకాశం మరియు ఎండు తెగులు ఇంకా ఎక్కువ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఈ చర్య ఉపయోగపడుతుంది. పై విధంగా భూమిని తడపడంతో పాటు చేనుపై లీటరు నీటికి 2.5గ్రా. సాఫ్/కాంపానియన్ (కార్బండిజమ్+మ్యాంకోజెట్ కలిసి ఉన్న మందు) మరియు 10గ్రా. మల్టీ కె./పాలీఫీడ్ కూడా పిచికారీ చేస్తే బాగుంటుంది.
- అనుకూల వాతావరణ పరిస్థితులు రాగానే చేనులో గొర్రు, గుంటుకల ద్వారా అంతరకృషి చేసి మొక్కల వేరు వ్యవస్థకు గాలిసోకేలా చేయాలి. దీనివల్ల చేను త్వరగా కోలుకొని అభివృద్ధి చెందుతుంది.

సోయాచిక్కుడు:



పెంకు పురుగు (స్టెమ్‌గర్డ్లర్):

ఈ పురుగు కాండాన్ని పక్క కొమ్మల లోపలి పదార్థాన్ని తిని నష్టపరచడం వల్ల కొమ్మల చివర్లు ఎండిపోతాయి. ఈ పురుగు నష్టపరిచే లక్షణాన్ని గుర్తించాలంటే కాండంపై రెండు పాము గాట్లులాంటి గీతలు ఉంటాయి. దీని నివారణకు లీటరు నీటికి క్లోరిపైరిఫాస్ 2.5మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2మి.లీ. లేదా ట్రైజోఫాస్ 1.5మి.లీ. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ. ఏదైనా ఒక మందును పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫోరేట్ 10.జి. గుళికలు ఎకరానికి 4 కిలోలు లేదా కార్బొఫ్యూరాన్ 3జీ గుళికలు 10–12 కిలోలు వేసుకోవాలి.

వరి :



ప్రస్తుతం కురిసే వర్షాల వల్ల రైతులు ముదురు నాట్లు వేయడానికి సంసిద్ధమవుతున్నారు. వారు కొన్ని మెళుకువలు తప్పనిసరిగా పాటించాలి.

- నారుమడిలో కాండం తొలుచు పురుగు ఉధృతి పెరిగే సూచనలు ఉన్నాయి. నివారణకు నారు విత్తిన నారు పీకే వారు రోజుల ముందు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున ఇసుకలో కలిపి చల్లాలి.
- వరిలో ముదురు నారు అనగా 40 రోజులు లేదా ఆపైన వయసు గల నారు వేసే పరిస్థితుల్లో, కుదుర్లు దగ్గరగా అనగా ఒక చదరపు మీటరుకు 44 కుదుర్లు మరియు ఒక్కొక్క కుదురుకు 4–5 మొక్కలు ఉండేవిధంగా నాటుకోవాలి.
- ముదురునారు వేసేవారు కొసలు తుంచి నాటాలి.
- ముదురు నారు నాటిన పరిస్థితుల్లో నత్రజని ఎరువును సిఫార్సు చేసిన దానికి 25శాతం అదనంగా వాడాలి. నత్రజని ఎరువును 70శాతం నాటిన వారం రోజుల్లో మరియు మిగిలిన 30శాతం అంకురం ఏర్పడే దశలో వేయాలి.

– విస్తరణ సంచాలకులు,
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,
హైదరాబాద్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



మంత్రి నారాయణ దిష్టిబొమ్మ దహనం




ఏపీ మంత్రి నారాయణ దిష్టిబొమ్మదహనం చేస్తున్న దృశ్యం

హైదరాబాద్: నారాయణ కళాశాలలో చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంతో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్‌లో మంత్రి నారాయణ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కన్వీనర్ మర్రి శ్రవణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన ఏపీ మంత్రి నారాయణను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కార్పొరేట్ కళాశాలల్లో విదార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ర్యాంకుల కోసం విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న కార్పొరేట్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేట్ విద్య సంస్థలనే నిషేధిస్తామన్న సీఎం కేసీఆర్ ఇపుడు పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యార్థుల చావులకు కారణమైన నారాయణపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. నాయకులు మహేష్, స్వాతి, ఉష, సరిత, కవిత, మానస తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600

సాక్షి వికారాబాద్
గురువారం I ఆగస్టు I 31 I 2017
మన వికారాబాద్

పొదలతో ప్రమాదం



వికారాబాద్ అర్బన్: పట్టణంలోని రైల్వే బ్రిడ్జిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బ్రిడ్జిపై రెండు మూల మలుపుల వద్ద చెట్లు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి వాహనాల రాకపోకలు కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి పొదలను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

రోడ్డు నిర్మాణానికి సర్వే

ధర్మాపూర్‌లో అధికారుల పర్యటన

ధారూరు: మండలంలోని ధర్మాపూర్ గ్రామం నుంచి వికారాబాద్ మండలం పీలారం గ్రామ దారిలో రోడ్డు నిర్మాణానికి బుధవారం సర్వే చేపట్టారు. రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సంజీవరావు రూ.5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లనందు తెలిపారు. వాటర్ ట్యాంకు నుంచి చంద్రయ్య పొలం వరకు సర్వేయర్ భాగ్యవతి సర్వే చేశారు. 500 మీటర్లు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వివరించారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామస్తులకు వికారాబాద్ వెళ్లడానికి 5 కిలోమీటర్ల దూరభారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ధర్మాపూర్‌లో రోడ్డు నిర్మాణం కోసం సర్వే చేస్తున్న సర్వేయర్ భాగ్యవతి

న్యూస్ బాక్స్

విద్యార్థులకు మొక్కల పంపిణీ



ధన్నారంలో మొక్కలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం పాండు

అనంతగిరి: వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూర్, ధన్నారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారికి ఒక మొక్కలో భాగంగా బుధవారం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. సిద్దులూర్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, ధన్నారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పాండు, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి మొక్కలు అందించారు.

టేకు మొక్కలతో అదనపు ఆదాయం

వికారాబాద్: పొలాల వద్ద టేకు మొక్కలు నాటుకుంటే భవిష్యత్తులో అదనపు ఆదాధాయం పొందవచ్చని వ్యవసాయ అధికారి వసంత తెలిపారు. మండల పరిధిలోని రావులపల్లిలో 9 వేల టేకు మొక్కల వేర్లను, కల్కొడలో 11 వేల టేకు మొక్కల వేర్లను బుధవారం ఆమె రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. వన సంపద తగ్గడంతో వర్షాలు కురవడం లేదని చెప్పారు. పొలాల చుట్టూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. టేకు వేర్లు తీసుకుపోయిన రైతులు తప్పనిసరిగా నాటుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు 30 వేల టేకు మొక్కల్లో ఇప్పటికే 20 వేలు పూర్తిచేసినట్లు ప్రకటించారు. ఇక మరో 10 వేల మొక్కలు దామస్తాపూర్, బూచన్‌పల్లి గ్రామాల రైతులకు రెండు రోజుల్లో పంపిణీ చేస్తామన్నారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలి



మర్పల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

వికారాబాద్:

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు, ఇన్‌చార్జి ఎంపీడీఓ నర్సిములను బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మండల, జిల్లా స్థాయి వారికి టీఏ, డీఏ చెల్లించాలని, బీమా భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు ప్రభావతి, ప్రధాన కార్యదర్శి రవికిరన్, కోశాధికారి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు రమేశ్, మహిళ ఉపాధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి మహబూబ్ అలీ, మహిళా కన్వీనర్ భారతి, నాయకులు మల్లేశం, పాపయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి విద్యార్థికి రుబెల్లా టీకాలు వేయించాలి

వికారాబాద్ అర్బన్: ప్రతి విద్యార్థికి రుబెల్లా టీకాలు వేయించాలని ఎస్ఎంసీ చైర్మన్ల సంఘం మండల అధ్యక్షుడు సీహెచ్. పాండు అన్నారు. మండల పరిధిలోని ద్యాచారం గ్రామ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేయించారు. రుబెల్లా టీకాలు వేయించడంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, పలు రకాల రోగాలకు దూరంగా ఉంటారని తెలిపారు. 50 మంది విద్యార్థులకు టీకాలు వేశారు.

రూ.65 వేలు పలికిన లడ్డూ

ధారూరు(వికారాబాద్): మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలం ఉత్సాహంగా, ఉత్కంఠగా కొనసాగింది. చివరకు రూ.65 వేలు పలికింది. ధారూరు గ్రామ హిందూ ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూను మంగలి శ్రీనివాస్ దక్కించుకున్నాడు. హిందూ ఉత్సవ కమిటీ వినాయకుడి లడ్డూను నెల్లి విశ్వనాథం రూ.42 వేలతో వశమైంది. నిర్వాహకులు అవుసులిపల్లి అంజయ్య, కుమ్మరి శ్రీనివాస్, నెల్లి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. ధారూరులోని 16 వినాయక విగ్రహాల చేతుల్లోని లడ్డూలను వేలం వేశాక కోట్‌పల్లి ప్రాజెక్టులో ఉత్సాహంగా ఆడిపాడుతూ గణనాథులను నిమజ్జనం చేశారు.

మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్: మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్లం బోధించేందకు అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్స్‌పాల్ నర్సింహారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్ట్‌లో కనీసం పీజీ పాసై 50 శాతం మార్కులు సాధించి ఉండాలని స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల పనివేళలలో కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

రేపు ఉద్యోగ, ఉపాధ్యాయుల ధర్మదీక్ష

అనంతగిరి (వికారాబాద్): ఆర్డీఓ కార్యాలయం ఎదుట రేపు శుక్రవారం చేపడుతున్న ధర్మదీక్షను విజయవంతం చేయాలని రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి అనిల్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఉదయం 10 గంటలకు ధర్మదీక్ష చేపడుతున్నామని, ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

1న పింఛన్ విద్రోహ దినం పాటించాలి

సీపీఎస్ రద్దు కొరకు ఉప్పెనలా తరలిరావాలి

అనంతగిరి (వికారాబాద్): సీపీఎస్‌ను రద్దు కోసం చేపడుతున్న సెప్టెంబర్ 1వ తేదీన పింఛన్ విద్రోహ దినం పాటిస్తూ, వికారాబాద్‌లో ధర్నా చేపడుతున్నట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలంపల్లి చౌరస్తా నుంచి ఆర్డీ కార్యాలయం వరకు శుక్రవారం ర్యాలీ వెళ్లి ధర్నా చేస్తున్నట్లు వివరించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులు పెద్ద ఎత్తున ఉప్పెనలా తరలిరావాలని కోరారు.

బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఈశ్వర్



ఈశ్వర్‌కు నియామక పత్రం అందిస్తున్న కృష్ణయ్య

వికారాబాద్: బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఈశ్వర్ ఎన్నికయ్యాడు. ఈశ్వర్‌కు సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య బుధవారం నియామక పత్రం అందించారు. నమ్మకంతో తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని ఈశ్వర్ తెలిపారు. బీసీ విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతానని చెప్పాడు. కార్యక్రమంలో సంఘం నాయకులు అంజయ్య, జగన్, రాజు తదితరులు ఉన్నారు.

పింఛన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి

ఉపాధ్యాయులకు యూఎస్‌పీసీ పిలుపు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ని రద్దు చేయాలన్న డిమాండ్‌తో సెప్టెంబర్ 1న తలపెట్టిన పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు యూఎస్‌పీసీ నాయకులు ఎం.ఆంజనేయులు, ఈ.గాలయ్య, సత్యనారాయణ గౌడ్, సుధాకర్, రామలింగం, ప్రతాప్, భిక్షపతి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బస్సు పంక్చర్.. ప్రయాణికుల పాట్లు



తాండూరు నుంచి వికారాబాద్ వెళుతున్న ఆర్టీసీ బస్సు బుధవారం సాయంత్రం ధారూరు పోలీస్‌స్టేషన్ ఎదుట రోడ్డు వద్ద పంక్చరయ్యింది. మరమ్మతులు చేసేందుకు సిబ్బంది రావడం ఆలస్యమవుతుందని డ్రైవర్ అతి కష్టంగా మరమ్మతు పనులు చేశాడు. గంట తర్వాత టైర్‌ను మార్చి బస్సును సిద్ధం చేశారు. అయితే ఆపాటికే బస్సులోని ప్రయాణికులంతా ఇతర మార్గాల్లో వెళ్లిపోయారు. – ధారూరు (వికారాబాద్):

ఫార్మాసిటీతో భావితరాలకు తీరని నష్టం

- కందుకూరులో ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- హాజరైన సబితారెడ్డి, కోదండరెడ్డి, ఆచారి తదితరులు

కందుకూరు (మహేశ్వరం):

ఫార్మాసిటీతో భావితరాలకు తీరని నష్టమని, పార్టీలకు అతీతంగా అందరూ ఏకమై ప్రభుత్వంపై పోరాటం చేసి ఫార్మా కంపెనీల ఏర్పాటును అడ్డుకోవాలని ప్రతిపక్ష పార్టీలు తీర్మానించాయి. బుధవారం మండల కేంద్రంలోని సామ నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఫార్మాసిటీని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణనాయక్, ఏ–బ్లాక్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకునేలా జెండాలు పక్కకు పెట్టి ఒక్కటే ఎజెండా తో పోరాడుదామన్నారు. గజ్వేల్‌లో తన్ని తరిమేస్తే ఈ ప్రాంతానికి ఫార్మాసిటీని సీఎం కేసీఆర్ తరలించారన్నరు. భూసేకరణ చట్టం ప్రకారం కాకుండా తక్కువ ధరకు భూములు బలవంతంగా



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ హోంమంత్రి సబితారెడ్డి

గుంజుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ ఫార్మాసిటీ ఏర్పాటుతో 70కిలోమీటర్ల మేర కాలుష్యంతో విధ్వంసం జరుగుతుందన్నారు. పర్యావరణ అనుమతులు లేవని..చట్టం ప్రకారం భూసేకరణ జరగలేదన్నారు. మేడిపల్లిలో సెప్టెంబర్ 7న ఆల్ పార్టీ సమావేశం పెట్టి ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకునేలా రైతుల్ని సంసిద్ధుల్ని చేస్తామని చెప్పారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి మాట్లాడుతూ ఫార్మాసిటీ పెట్టడం అంటే అణుబాంబుని నెత్తిన పెట్టినట్లేనన్నారు. ఉత్తర తెలంగాణలో వ్యవసాయ, ఉద్యాన, గిరిజన, ఆరోగ్య యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తూ ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు పెడుతూ దక్షిణ తెలంగాణాపై ఉన్న కక్షను సీఎం కేసీఆర్ తీరుస్తుకుంటున్నాడన్నారు. సమావేశంలో జెడ్పీలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ఎంపీపీ అశోక్‌గౌడ్, టీడీపీ జిల్లా నాయకుడు రాంచంద్రారెడ్డి, సీపీఎం జిల్లా నాయకుడు డి.రాంచందర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులు, ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఫార్మా ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు, గ్రామాల్లో పర్యటించి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలని పిలుపునిచ్చారు.

రైతుల అంగీకారంతో భూములు తీసుకోవాలి



జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

- గ్రామానికి కిలోమీటర్ దూరం భూములనే ఫార్మాకు తీసుకోవాలి
- జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన జేఏసీ

యాచారం (ఇబ్రహీంపట్నం): ఫార్మాకు తీసుకునే భూములను రైతుల అంగీకారం మేరకే సేకరించాలని రంగారెడ్డి జిల్లా జేఏసీ చైర్మన్ వెదిరె చల్మారెడ్డి పేర్కొన్నారు. బలవంత భూసేకరణ నిలిపేయాలని బుధవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫార్మా భూసేకరణ పూర్తిగా రియల్ వ్యాపారంగా మారిందన్నారు. అధికారులు రైతులను బెదిరించి భూములు తీసుకుంటున్నా రని తెలిపారు. గ్రామాలకు కిలోమీటర్ దూరం నుంచి భూములు తీసుకోవాలని కోరారు. కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు లేకుండా ప్రభుత్వం ఎలా ఫార్మాను ఏర్పాటు చేస్తుందని ప్రశ్నించారు. ఫార్మాకు తీసుకునే భూములకు అన్ని మండలాల్లో ఒకే రకమైన ధరను చెల్లించాలని డిమాండ్ చేశారు.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా 'ధర్మ దీక్ష'కు తరలిరండి

సాక్షి, రంగారెడ్డి జిల్లా: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ని రద్దు చేయాలన్న డిమాండ్‌తో తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ సెప్టెంబర్ 1న తలపెట్టిన 'ధర్మ దీక్ష' సభకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, ఉద్యోగులు తరలిరావాలని ఆ సంఘం అధ్యక్షులు కె.గోపాల్, అసోసియేట్ అధ్యక్షులు ఎండీ బషీర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శంషాబాద్ ఎంపీడీఓ కార్యాలయ మైదానంలో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే 'ధర్మ దీక్ష'ను విజయవంతం చేయాలన్నారు. ఉద్యోగులకు కనీసం సామాజిక భద్రత లేని విధంగా సీపీఎస్‌ను ప్రభుత్వాలు తీసుకొచ్చాయని చెప్పారు. దీని ఫలితంగా ఉద్యోగుల భవిష్యత్‌ప్రశ్నార్థకంగా మారిందని, దీనికి వ్యతిరేకంగా పోరాడి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి సాధించుకోవాలన్నారు.

ప్రభుత్వ బడుల్లో వసతులు మెరుగుపర్చాలి

అనంతగిరి (వికారాబాద్): వసతులు లేని ప్రైవేట్ పాఠశాలలను మూసివేసి ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపర్చాలని అంబేడ్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య డిమాండ్ చేశారు. వికారాబాద్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేటు స్థాయిలో ఫీజుల వసూలు చేసి విద్య వ్యాపారంగా మారుస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

సీపీఎస్ అంతమే ఉద్యోగుల పంతం

కరన్‌కోట్(తాండూరు):

సీపీఎస్(కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) విధానాన్ని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పాత పింఛన్ విధానం కొనసాగించాలని పోరుబాట పట్టారు. నూతన పింఛన్ విధానంతో 2004 తర్వాత నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని చెబుతున్నారు. ఇప్పటివరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు జిల్లా వ్యాప్తంగా పలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో ఉద్యమబాట పట్టారు. సీపీఎస్ రద్దు చేసేవరకు పోరాటం చేస్తామని స్ప ష్టం చేస్తున్నారు. ఇందులో భాగంగా కొ త్తవిధానం ప్రవేశపెట్టిన సెప్టెంబర్ 1ని విద్రోహదినంగా పాటించి సామూహిక సెలువు పెట్టి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు సిద్ధమవుతున్నారు. అదే రోజు ఎక్కడికక్కడ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి తమ ఆవేదనను వ్యక్తం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

భరోసా లేదని ఆవేదన..

కంట్రిబ్యూటరీ పెన్షెన్ స్కీంను పెన్షన్ ఫండ్ రెగ్యూలేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ(పీఎఫ్ఆర్‌డీఏ), నేషనల్ సెక్యూరిటీ డిపాజిట్ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) స్వయం ప్రాతినిధ్య సంస్థ ద్వారా 2003 డిసెంబరు 22న ఆర్డినెన్స్ జారీ చేసి అమలుచేస్తున్నారు. 2014 ఫిబ్రవరి 1న భారత ప్రభుత్వ గెజిట్‌తో చట్టరూపంలోకి తీసుకొచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 22 సెప్టెంబర్ 2004లో జీవో నెంబర్653.654,655 జారీ చేశారు. దీని ప్రకారం 2004 సెప్టెంబరు 1న నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారు సీపీఎస్ పరిధిలోకి వస్తారు. కొత్త పెన్షన్ పథకంలో ఉద్యోగి జీతం నుంచి నెలనెలా పది శాతం కోత



సీపీఎస్ విధానంపై ఆందోళన చేస్తున్న ఉద్యోగులు (ఫైల్)

విధించి మళ్లీ అంతే మొత్తాన్ని ప్యాచింగ్ గ్రాంట్‌గా ఏడాది చివర్లో వారి ఖాతాలో జమచేస్తారు. ఖాతాలో ఉన్న డబ్బు మొత్తంలో ఉద్యోగ విరమణ సమయంలో 60 శాతం ఇస్తారు. దీనికి ట్యాక్స్ చెల్లింపు తప్పనిసరి. మిగిలిన 40 శాతం ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఈక్విటీ తీసుకోవాలి. దీనిని ఎన్ఎస్‌డీఎల్ సంస్థ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడుతుంది. దాని మీద వచ్చే ఆదాయంను పింఛన్ రూపంలో ఉద్యోగులకు చెల్లిస్తారు. ఈ విధానంలో మార్కెట్ ఒడిదిడుకుల మీద ఉద్యోగుల పెన్షన్ ఆధారపడి వృద్ధాప్యం జూదంగా మారుతుందని వారు ఆదోళన వ్యక్తం చేస్తున్నారు. జీపీఎఫ్ గ్రాట్యూటీ, కమ్యూటేషన్ సౌకర్యాలు కొత్త పింఛన్ పథకంలో రద్దు చేశారు. పీఎఫ్ఆర్‌డీఏ బిల్లులోని 29ఎఫ్ ప్రకారం ఉద్యోగుల జీతంలో 10 శాతం మాచింగ్ గ్రాంట్ కలిపితే ఊహించినంత పెట్టుబడి మార్కెట్‌కు అందుతుంది. అయితే, రిటర్న్స్ మీద ఎలాంటీ గ్యారెంటీ లేదని బిల్లులో పొందుపరిచారు. కరువు భత్యం, పీఆర్‌సీ పెరుగుదల సీపీఎస్ పెన్షన్‌దారులకు వర్తించదు. మరోవైపు ఉద్యోగుల పేర్ల నమోదు వ్యక్తిగత వివరాలు సరిచేసుకోవాలంటే స్థానిక జెడ్పీ జీపీఎఫ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సరిపోయేది. కాని ఇప్పడు ఈ వివరాల నమోదుకు ముంబైలోని ఎన్ఎస్‌డీఎల్ వారిని సంప్రదించాలి. దీని ద్వారా భవిష్యత్‌లో జరుగబోయే పరిణామాలు చెప్పకనే చెబుతుంది. మన రాష్ట్రంలో లక్షమందికి పైగా

- తమకు భరోసా లేదని ఆవేదన
- రద్దు చేసేవరకు ఉద్యమం తప్పదంటున్న ఉద్యోగులు
- పాత పింఛన్ విధానం కొనసాగించాలని డిమాండ్
- పెన్షన్ విద్రోహదినంగా సెప్టెంబర్ 1

సీపీఎస్ ఉద్యోగులు, వికారాబాద్ జిల్లాలో 2600 ఉద్యోగులు ఉన్నారు. కొత్తగా వచ్చిన సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరిచాలనే డిమాండ్‌తో కొన్నేళ్లుగా ఉద్యోగులు ఉద్యమిస్తూనే ఉన్నారు. 2004 సెప్టెంబరు 1న తెరపైకి రావడంతో దీని పెన్షన్ విద్రోహ దినం పేరుతో మరో ఉద్యమానికి ఉద్యోగులు సిద్ధమయ్యారు. దీనికి ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్‌లో మార్పులు చేయగా ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో పాత పెన్షన్ పద్ధతిని పాటిస్తున్నారు. ఇప్పటికైనా సర్కార్ స్పందించి ఉద్యోగుల జీవితాలకు భరోసా ఇచ్చే పాత పింఛన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పింఛన్ ఉద్యోగుల హక్కు



పింఛన్ ఉద్యోగుల హక్కు. ఉద్యోగులకు ఎలాంటి భద్రత భరోసాలేని సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. దీని కోసం ప్రతి సీపీఎస్ ఉద్యోగి ముందుకు వచ్చి సెప్టెంబరు 1న నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. రాజీలేని పోరాటం చేయాల్సిన అవసరం ఉంది.

– అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి, టీఎస్‌సీపీఎస్ ఈఏ

పాత విధానమే ముద్దు



సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. కొత్త విధానంతో ఉద్యోగులు శ్రమ దోపిడీకి గురవుతు న్నారు. దీనిని రద్దు చేసే వరకు పీఆర్‌టీయూటీఎస్ తరపున పోరాడుతాం. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తాం. ఉపేక్షించబోం.

–నర్సిరెడ్డి, పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు

మౌలాలి రైల్ రోకో కేసు కొట్టివేత

హైదరాబాద్:

తెలంగాణ ఉద్యమం సందర్బంగా నాటి ఉద్యమకారులపై పెట్టిన మౌలాలి రైల్‌రోకో కేసును రైల్వే కోర్టు బుధవారం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమం సందర్భంగా జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు నాటి ఉద్యమకారులు...నేటి రాష్ట్ర మంత్రులు టి. పద్మారావు, కేటీఆర్, నాయిని నర్సింహ్మారెడ్డిలతో పాటు మరో 14మందిపై రైల్వే పోలీసులు 2011 కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా సుమారు 6 సంవత్సరాల నుంచి మంత్రులు కోర్టుకు హాజరవుతున్నారు. సరైన ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టి వేస్తున్నట్లు రైల్వే కోర్టు జడ్జి ప్రకటించారు. దాంతో తెరాస శ్రేణులు కోర్టు బయట సంబరాలు జరుపుకున్నారు. మంత్రులు టి. పద్మారావు, కేటీఆర్, నాయిని నర్సింహ్మారెడ్డిలకు టీఆర్ఎస్ కార్యకర్తలు ...నాయకులు స్వీట్లు తినిపించారు. కేసు కొట్టి వేయడంతో పార్టీ శ్రేణులు మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా హోంశాఖ మంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి మీడియాతో మాట్లాడారు. చేయని నేరానికి మాపై తప్పులు కేసు నమోదు చేశారు. రైల్‌రోకో కేసులో ఆధారాలు లేకపావడంతో కేసు కొట్టివేస్తున్నట్లు న్యాయమూర్తి చెప్పారని తెలిపారు. ఈ రోజు మాకు తగిన న్యాయం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.

జస్టిస్ సతీష్‌చంద్ర కమిషన్ నివేదిక అమలు చేయాలి

హైదరాబాద్: పబ్లిక్ సెక్టార్ సంస్థల ఉద్యోగుల మూడవ పీఆర్‌సీ కోసం ఏర్పాటు చేసిన రిటైర్డ్ జస్టిస్ సతీష్‌చంద్ర కమిషన్ ఇచ్చిన ప్రతిపాదనలు యథావిధిగా కొనసాగించాలని ఇండియన్ ఆయిల్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి ఎ.ఆర్.వీ.బద్రీనాథ్ డిమాండ్ చేశారు. తమ డిమాడ్ల సాధనకోసం సెప్టెంబర్ 5న అన్ని కార్యాలయాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతామని, 12వ తేదీన ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద 230 పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో పనిచేసే లక్షలాదిమందితో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. 235 పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో ఐదు లక్షలమంది ఉద్యోగులకు ఎంత వేతనాలు పెంచాలి అనే విషయంపై ఆరు నెలలు మదనపడ్డారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధి జయప్రకాష్ పాల్గొన్నారు.



• గవర్నర్ దంపతుల పూజలు

బాగ్ అంబర్‌పేటలోని అయ్యప్ప స్వామి దేవాలయాన్ని బుధవారం రాష్ట్ర గవర్నర్ నరసింహన్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

– హైదరాబాద్

'క్యాలెండర్'లోని అవకతవకలను సరిచేయాలి



మాట్లాడుతున్న నర్సింలు

కొడంగల్ రూరల్: ప్రభుత్వం విడుదల చేసిన విద్యా క్యాలెండర్‌లోని అవకతవకలను సరిచేయాలని టీఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జీపీఎస్ పాఠశాల ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఐచ్ఛిక సెలవులు వర్తిస్తాయని, ఉన్నత పాఠశాలలకు వర్తించవని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐచ్ఛిక సెలవుల్లో రాఖీ పూర్ణిమ, జమాతుల్‌విదా, క్రిస్మస్ ఈవ్ పండుగలు మూడు మతాలకు సంబంధించినవి అన్నారు. ఇబ్బందిగా ఉన్న జీఓలను వెంటనే ఉపసంహరించుకోవాలని సూచించారు. సీపీఎస్ రద్దుకు సెప్టెంబర్ 1న తలపెట్టిన సామూహిక సెలవుకు సంపూర్ణ మద్దతు ప్రకటించి విజయవంతం చేయడానికి ఆయా సంఘాల నాయకులు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ నాయకులు మల్లయ్య, పృథ్వీసింగ్, కాశప్ప, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

పరిగికి చేరిన టేకు వేర్లు



టేకు వేర్లను పరిశీలిస్తున్న అధికారులు

పరిగి:అవసరమైన రైతులకు టేకు వేర్లు పంపిణీ చేస్తామని ఏడీఏ నగేష్ కుమార్ తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా పరిగి వ్యవసాయ డివిజన్‌కు ప్రభుత్వం 1.2 లక్షల టేకు స్టంప్స్(వేర్లు) పంపిణీ చేసింది. ఈ వేర్లను బుధవారం పరిగి వ్యవసాయ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండలాలు, గ్రామాల వారీగా అవసరమైన రైతులకు టేకు వేర్లు అందజేస్తామని తెలిపారు.

నేడు ప్రపంచ జానపద దినోత్సవం

హైదరాబాద్: ప్రపంచ జానపద దినోత్సవం ముగింపు వేడుకలు గురువారం రవీంద్రభారతి ప్రధాన వేదికపై జరుగుతాయని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ బుధవారం తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీ కవిత హాజరవుతారని తెలియజేశారు. గత తొమ్మిదిరోజులుగా రాష్ట్రంలోని 31 జిల్లాల్లో జానపద ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ ముగింపు వేడుకల్లో వందలాదిమంది కళాకారులు పాల్గొంటారని తెలిపారు. గిరిజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కె.వి. రమణాచారి, తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, సాంస్కృతిక సారథి అధ్యక్షులు రసమయి బాలకిషన్, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి దేశపతి శ్రీనివాస్, ప్రభుత్వ కార్యదర్శి వెంకటేశం తదితరులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

12న 'మనూ'లో విద్యార్థి సంఘం ఎన్నికలు

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 12న విద్యార్థి సంఘ ఎన్నికలు జరుగనున్నాయి. అదేరోజు ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటిస్తారు. నామినేషన్లను దాఖలు చేసుకోవడానికి 4వ తేదీ సాయంత్రం 5.30 గంటల వరకు అవకాశం కల్పించారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి,కోశాధికారి, ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. పాటు దేశంలోని ఆఫ్ క్యాంపస్‌లున్న ప్రతిచోటా పూర్తి చేసినట్లు చీఫ్ రిటర్నింగ్ అధికారి ప్రొఫెసర్ ఎస్ నజాముల్ హసన్ తెలిపారు.



నాగబంధం, భరతమాత, బాలగంగాధర్‌తిలక్‌తో మండప ముఖద్వారం



మంచు పర్వతాలను తలపించే విధంగా.. కొలువైన వినాయకుడు



చెట్లను నరక వద్దని సూచించే సెట్టింగు..

సర్వం.. సందేశాత్మకం

అందరినీ ఆకట్టుకుంటున్న వినాయక మండపం

- చరిత్రను ప్రతిబింబిస్తున్న సెట్టింగులు
- పరవశింపజేస్తున్న వినాయకుడి ఇతి వృత్తాతం
- పర్యావరణ పరిరక్షణ.. ప్రథమ కర్తవ్యం

పరిగి:

పట్టణంలోని టీచర్స్ కాలనీ హనుమాన్ మందిర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం అందరినీ ఆకర్శిస్తోంది. మండపం ఆద్యంతం సందేశాత్మకంగా రూపుదిద్దుకుంది. సాధారణంగా వినాయక ఉత్సవాలు అనగానే విగ్రహాన్ని ప్రతిష్ఠించడం.. తొమ్మిది రోజులు కార్య క్రమాలు నిర్వహించడం... ఆర్భాటంగా ఊరేగింపు నిర్వహించటం.. నిమజ్జనం చేటయం.. ఏ కాలనీలో.. ఏ గ్రామంలో చూసినా ఇదే కనిపిస్తోంది. కాని మొదటి సారిగా భక్తులను ఆలోచింపజేసేలా గొప్ప సందేశాత్మకంగా ఈ మండపం రూపుదిద్దుకోవటంతో అందరినీ ఆకర్శిస్తోంది.

అడుగడుగునా సందేశం..

సుమారుగా 30 మీటర్ల పొడవు.. 12 మీటర్ల వెడల్పుతో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం అడుగడుగునా సందేశాన్నిస్తోంది. హిందువులను ఏకం చేసేందుకు వినాయక ఉత్సవాలను ప్రారంభించిన బాలగంగాధర్‌తిలక్ ఫొటో ముఖ ద్వారానికి ఒకవైపు ఉంటే.. మరో వైపు భరత మాత ఫొటో కనిపిస్తుంది. ముఖ ద్వారం పైనే వినాయకుడి జన్మ వృత్తాంతాన్ని తెలిపే నాగబంధం, దాని విముక్తి, భక్తి తదితర అంశాలు స్ఫురించేలా సెట్టింగు ఉంటుంది. ముఖ ద్వారం ముందు జటాజూటం నుంచి గంగాదేవిని ప్రవహింపజేస్తున్న శివుడు దర్శనమిస్తారు. హిమా లయాలను తలపించే సెట్టింగుల మధ్య కొలువైన వినాయ కుడు చివరగా కనిపిస్తారు. ఇదే సమయంలో మొదట పూజ కోసం భూమండలాన్ని తిరుగుతున్న కుమార స్వామి, తల్లిదండ్రులే భూలోకంగా భావించి వారి చుట్టునే తిర గుతున్న వినాయకుడు రెండువైపులా కనిపిస్తారు.



మండపంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు..

పర్యావరణ పరిరక్షణ ఉట్టిపడేలా...

ఇందులో వేసిన సెట్టింగులన్నీ పర్యావరణ పరిరక్షణ ఉట్టిపడేలా కనిపిస్తాయి. చెట్లను నరికితే పర్యావరణం నాశనమవుతుందని మండపంలో ఓ పక్క సందే శాన్నిచ్చారు. మరో పక్క చెట్లను పెంచితే పర్యావరణం విరాజిల్లుందనే సందేశాత్మక చిత్రలు ఉంచారు. ఇదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలని తెలిపే ఐదు అడుగుల మట్టి వినాయకుడిని ఏర్పా టు చేసి పూజిస్తున్నారు. రోజూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



భూలోకాన్ని చుడుతున్న కుమారస్వామి..



తల్లిదండ్రుల చుట్టూ తిరుగుతున్న వినాయకుడు..



తలనుంచి గంగా ప్రవాహం చేస్తూ కనిపిస్తున్న శివుడు..



చెట్లు పెంచాలనే సందేశం..

81 ప్రసాదాలతో నైవేద్యం

వికారాబాద్ పట్టణం శివరాంనగర్ కాలనీలో గల శ్రీవివేక వాణి విద్యాలయ హైస్కూల్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడికి మంగళవారం రాత్రి 81 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమ ర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఐదు రోజుల పాటు పాఠశాలలో ఉదయం, సాయంత్రం పూజలు, భజనలు చేస్తూ గణనాథుణ్ని కొలుస్తున్నారు. కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగయ్య, మాజీ కౌన్సిలర్ ఎం.నాగయ్య, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీకాంత్, కన్నయ్య, లక్ష్మణ్, శ్యాం, వెంకటయ్య, సంతోష్, సందీప్, ప్రభు, ఉపా ధ్యాయులు చంద్రకళ, ఇస్మాయిల్, లావణ్య, భరత్, రామ కృష్ణ, విద్యారాణి, కాలనీవాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

– అనంతగిరి



> ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.


పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు

ప్రాజెక్ట్ రిపోర్టు

- **18,000** ఎకరాలు.. రిజర్వాయర్ వైశాల్యం
- **23** అడుగులు పూర్తిస్థాయి నీటిమట్టం
- **2.55** టీఎంసీలు నీటి నిలువ సామర్థ్యం
- **18.75** అడుగులు ప్రస్తుత నీటిమట్టం

పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు




పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.

గేట్లు ప్రత్యేకం




ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటు వంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.


కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.



పట్టుబడిన గంజాయి కేజీల్లో..



జీఆర్‌పీ పరిధిలో కేసుల నమోదు





ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా

రైళ్లలో నిరంతర తరలింపు

రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం

వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

> భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

గంజాయ్ ఎక్స్‌ప్రెస్..

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

'కోణార్క్ 'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

వేగం లేని ఆర్టీసీ

- వికారాబాద్ డిపోలో కానరాని ఎక్స్‌ప్రెస్ బస్సులు
- అన్నీ ఆర్డినరీ బస్సులే..
- ప్రయాణికుల అవస్థలు
- అత్యవసరమయితే ప్రైవేటు వాహనాలే దిక్కు

ఆర్టీసీ బస్సుల్లో వేగం లేదు.. ప్రజా రవాణా నత్తనడకన సాగుతోంది.. ఎర్రబస్సు, పల్లె వెలుగు బస్సులే దిక్కయ్యాయి. దీంతో ప్రయాణాలు నెమ్మదిగా సాగుతున్నాయి. లాభాల్లో మెరుస్తున్న వికారాబాద్ డిపోలో ఒక్క ఎక్స్‌ప్రెస్ కానరాదు. ఎక్స్‌ప్రెస్ వేగం ఈ డిపో అందుకోలేకపోతోంది. అత్యవసరమయితే ఖర్చు పెట్టుకొని ప్రైవేటు వాహనాల్లో వెళ్లాల్సిన పరిస్థితి.

– వికారాబాద్ అర్బన్

పేరుకే జిల్లా కేంద్రంగా వికారాబాద్ ఉన్నా ఆర్టీసీ డిపోలో మాత్రం అన్ని ఆర్డినరీ బస్సులే కాక, డొక్కు బస్సులే ఉన్నాయి. జిల్లాకు చెందిన పట్నం మహేందర్‌రెడ్డి రవాణా శాఖ మంత్రిగా ఉన్నా ఇప్పటివరకు డిపోకు ఒక కొత్త ఆర్డినరి గానీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు గానీ వేయలేదు. ఇతర డిపోల్లోని కాలం చెల్లిన ఎక్స్‌ప్రెస్ బస్సులను వికారాబాద్ డిపోకు ఆర్డినరీలుగా కేటాయిస్తున్నారు. 1997లో వికారాబాద్‌లో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేయగా అప్పటినుంచి డిపోకు ఒక ఎక్స్‌ప్రెస్ బస్సు కూడా కేటాయించకపోవడం గమనార్హం. 2013లో హైదరాబాద్–2 డిపోకు చెందిన ఓ ఎక్స్‌ప్రెస్‌ను వికారాబాద్ డిపోకు అప్పగించారు. రోజు సేడం, హైదరాబాద్ తిరిగేది. కొన్ని కారణాలతో ఆరు నెలల్లోనే నిలిపివేశారు. అప్పటినుంచి డిపోకు ఎక్స్‌ప్రెస్ బస్సు రాలేదు. డిపో పరిధిలో రోజుకు సుమారు 54 గ్రామాలకు సేవలు అందిస్తున్నాయి. ఇవే బస్సులు హైదరాబాద్‌కు కూడా రాకపోకలు సాగిస్తున్నాయి. జిల్లాగా వికారాబాద్ ఏర్పడిన తరువాత ఆయా శాఖలకు సంబంధించిన వందల మంది ఉద్యోగులు హైదరాబాద్ నుంచి వికారాబాద్‌కు రోజు రాకపోకలు సాగిస్తున్నారు. వేళకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేవు. ఆర్డినరీ బస్సులు ఉండడంతో ఉద్యోగులు ప్రయాణానికి ఇష్టపడడం లేదు. తాండూరు నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్, డిలాక్స్ వంటి బస్సుల రాకకోసం గంటల తరబడి వేచిచూస్తున్నారు. దీంతో సమయం వృథా అవుతోందని ఉద్యోగులు వాపోతున్నారు. అత్యవసరమైన సమయాల్లో ప్రైవేటు వాహనాలే దిక్కవుతున్నాయి. డిపోకు ఎక్స్‌ప్రెస్ బస్సులను కేటాయించకపోవడం పాలకులు, ఆర్టీసీ ఉన్నతాధికారుల వివక్ష అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాండూరు డిపోకు 25 ఎక్స్‌ప్రెస్ బస్సులు, పరిగి డిపోకు కూడా 23, హైదరాబాద్–2 డిపోకు చెందిన 14 ఎక్స్‌ప్రెస్ బస్సులను వికారాబాద్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. ఇతర డిపోల బస్సులే వికారాబాద్‌వాసులకు దిక్కయ్యాయి.

వికారాబాద్ డిపో చరిత్ర

ఏర్పాటు: 1997
మొత్తం బస్సులు: 81 (అన్నీ ఆర్డినరీ)
55 డిపో బస్సులు, 26 అద్దె బస్సులు



వికారాబాద్ ఆర్టీసీ డిపో

ఆదాయంలో ఆదర్శం..

డిపో ఆదాయంలో మాత్రం ఆదర్శంగా నిలుస్తుంది. ఆర్డీనరి బస్సులతోనే సిబ్బంది అత్యధిక రాబడిని సాధిస్తున్నారు. గతేడాది వికారాబాద్ ఆర్టీసీ డిపో రూ.1.40 కోట్ల ఆదాయం పొంది రాష్ట్రంలో రెండోస్థానం పొందింది.

ప్రతిపాదనలు పంపించాం..



ఇటీవలే మేనేజర్‌గా వచ్చా. ప్రస్తుతానికి ఆర్డీనరీ బస్సులే ఉన్నాయి. ఎక్స్‌ప్రెస్ బస్సులు ఎందుకు ఇవ్వలేదనే విషయం తెలియదు. కనీసం ఐదు ఎక్స్‌ప్రెస్ బస్సులు ఇవ్వాలని ఇటీవల ప్రతిపాదనలు పంపించాం. ఎక్స్‌ప్రెస్ బస్సులు కేటాయిస్తే డిపో మరింత లాభాల్లో నడిచే అవకాశం ఉంది.

– హరి, వికారాబాద్ డిపో మేనేజర్

విద్యార్థులకు 'అక్షయపాత్ర'



అధునాతన వంటశాల

- అక్షయపాత్ర అధునాతన కిచెన్ షెడ్డు సిద్ధం
- రూ. 10.56 కోట్లతో ఏర్పాటు
- నేడు వంటశాల ప్రారంభం

మణికొండ: మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్నం తింటున్న విద్యార్థులకు మరింత రుచికరమైన, నాణ్యమైన భోజనం అందనుంది. ఈ భోజనాన్ని అందించేందుకు నార్సింగి రెవెన్యూ పరిధిలో మరో అధునాతన వంటశాల సిద్ధమైంది. గతంలో భోజనామృత పథకంలో భాగంగా ఒకే సారి గంట సమయంలోనే 50వేల మందికి వంటను చేయగల సామర్థ్యం గల వంటశాల ఇక్కడే ఏర్పాటైంది. దాని పక్కనే ప్రస్తుతం ఏకంగా లక్షమందికి వంటను సిద్ధం చేసే మరింత అధునాతన టెక్నాలజీతో వంటశాలను ఏర్పాటు చేశారు. దాని సామర్థ్యం లక్ష ఉన్నా ప్రస్తుతం నార్సింగికి 75 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని 35వేల మంది విద్యార్థులకు మూడున్నర గంటల వ్యవధిలోనే వంటను సిద్ధం చేసి పాఠశాలలకు చేరవేసే దిశగా కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలు, గర్భిణులు 27వేల మందికి ఇక్కడినుంచే ప్రతిరోజు భోజనం అందుతుంది. అదే పద్ధతిలో ఇకనుంచి ప్రభుత్వ పాఠశాలలకు అందించే దిశగా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్న భోజనానికి ప్రతినెల ఖర్చుచేస్తున్న నిధులను ఈ సంస్థకు బదలాయిస్తారు. ఇక వేళ ఇవి సరిపోకుంటే మరిన్ని సంస్థలనుంచి ఆర్థిక సహాయాన్ని పొంది విద్యార్థులకు భోజనాన్ని అందిస్తారు. అత్యధికంగా రంగారెడ్డి జిల్లా పరిధిలోనే కొత్తగా అందించే పాఠశాలలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు పాఠశాలలకు భోజనాన్ని అందించేందుకు అనుమతులకు దరఖాస్తు చేశామని.. అది రాగానే వారిచ్చే పాఠశాలల వారిగా భోజనాన్ని సరఫరా చేస్తామన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన వంటశాలను బ్యాంక్ ఆఫ్ టోక్యో రూ. 10.56కోట్ల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశామన్నారు.

నేడు ప్రారంభోత్సవం...

నార్సింగి కేంద్రంగా ఏర్పాటు చేసిన అక్షయపాత్ర అధునాతన వంటశాలను గురువారం ఉదయం 11గంటలకు కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ప్రారంభిస్తారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అక్షయపాత్ర ఫౌండేషన్ చైర్మన్ మధుపండితదాస అధ్యక్షత వహిస్తారని, అతిథులుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, బ్యాంక్ ఆఫ్ టోక్యో ఎగ్జిక్యూటివ్ అధికారి రయోచి షింకేలు హాజరవుతారన్నారు. వీరితో పాటు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కలెక్టర్ రఘునందన్‌రావు తదితరులు హాజరవుతారని వారు పేర్కొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

ఆమనగల్లు: ప్రతిభ కలిగిన గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఆమనగల్లు జెడ్పీటీసీ సభ్యుడు కండె హరిప్రసాద్, ఎంపీపీ లలిత సూచించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జోనల్‌స్థాయి ఖోఖో పోటీలను ప్రారంభించారు. పోటీలలో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణశ్రీ కేశవులు, ఎంపీటీసీ సభ్యులు పత్యానాయక్, యూనస్‌శేఖర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కండె సత్యం, ఉపాధ్యక్షుడు రాము, పీఆర్‌టీ పాషా, కేశవులు, వెంకటయ్య, టోర్నీ కార్యదర్శి రఘు మారెడ్డి, పీఈటీలు చంద్రమోహన్, నర్సింహారావు, సుశీల, పరమేశ్, భీముడు, డాక్యానాయక్, రాజు, నిర్మల పాల్గొన్నారు. అనంతరం విజేత జట్లకు విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ కృష్ణారావు బహుమతులు ప్రదానం చేశారు.



ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

గణేశ్ పూజల్లో ముస్లిం కుటుంబం

కందుకూరు (మహేశ్వరం): గణేష్ పూజల్లో పాల్గొని ఓ ముస్లిం కుటుంబం మతసామరస్యాన్ని చాటింది. మండల పరిధిలోని నేదునూరుకు చెందిన ఎండీ అఫ్జల్ కుటుంబం బుధవారం రాత్రి కందుకూరు చౌరస్తాలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు చేసిన అనంతరం భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టి మతసామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని సన్మానించారు.



గణపతికి పూజలు చేస్తున్న ముస్లిం కుటుంబం

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ముందుంటాం

పూడూరు (పరిగి):

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ సంఘం ఎప్పుడూ ముందు ఉంటుందని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ప్రకటించారు. పూడూరు మండలంలోని రాకంచర్ల ఆలయ ప్రాంగణంలో బుధవారం సంఘం పూడూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ రద్దుకు పోరాటం చేస్తామన్నారు. 010 ద్వారా వేతనాలు ఇప్పించిన ఘటన కేవలం పీఆర్‌టీయూ సంఘానికే దక్కుతుందని తెలిపారు. కొత్తకొత్త జీఓలు, మహిళా ఉద్యోగులకు 90 రోజుల చైల్డ్ లీవ్‌లు, అప్రెంటిషిప్ రద్దు తదితర సాధించామని తెలిపారు. ఎంఈఓ, డిప్యూటీ డీఈఓ, జూనియర్ లెక్చరర్లను పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్నారని చెప్పారు. సీపీఎస్ రద్దు చేసేందుకు సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1వ తేదీన చేపట్టిన దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పూడూరు మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అమర్‌నాథ్, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్‌రెడ్డి, అసోషియేట్ అధ్యక్షుడిగా అంజిలయ్య, మహిళా అధ్యక్షురాలిగా ప్రభావతి, మహిళా కార్యదర్శిగా హేమలత, కార్యదర్శిగా బాల్‌రాజ్, ఉపాధ్యక్షులుగా నర్సింహులు, కార్యదర్శులుగా నజీమోద్దీన్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆగ్రాది భారతమ్మ, సర్పంచ్ పెంటయ్య, నాయకులు రాములు, అంజిలయ్య, కిష్టయ్య, జహంగీర్, మహేందర్‌రెడ్డి, శంకరయ్యగౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి



రాకంచర్లలో సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బలోపేతం దిశగా అంగన్‌వాడీ కేంద్రాలు



అంగన్‌వాడీ కేంద్రలోని చిన్నారులు

కరన్‌కోట్(తాండూరు): చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు విద్యాబుద్ధులు నేర్పించేందుకు ప్రారంభించిన అంగన్‌వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. చిన్నారులను పాఠశాలలకు పంపడానికి ముందే వారికి బడి వాతావరణాన్ని అలవాటు చేసేలా ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. అంగన్‌వాడీ సెంటర్లను మరింత బలోపేతం చేసి జవాబుదారీగా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. బడి అంటే పిల్లల్లో ఉన్న భయాన్ని పోగొట్టేలా చిన్నచిన్న పరీక్షలకు శ్రీకారం చుట్టింది. మూడు నెలలకోసారి నైపుణ్యాలను పరీక్షించి కొత్తగా రూపొందించిన పిల్లల అభివృద్ధి పుస్తకంలో నమోదు చేసి, సాధించిన ప్రగతిని వారి తల్లిదండ్రులకు వివరిస్తారు. దీనికి సంబంధించి 'పిల్లల అభివృద్ధి పుస్తకం' పేరుతో ముద్రించిన బుక్స్ సెంటర్లకు చేరాయి. విద్యార్థులు పరీక్షలో స్పందించక పోతే ఒక స్టార్, అంగన్‌వాడీ కార్యకర్త లేదా ఆయా సాయం తీసుకుంటే రెండు, స్వతంత్రంగా సమాధానాలు రాయగలిగితే మూడు స్టార్లు ఇస్తారు. చిన్నారి శారీరక, సామాజిక, మేధో వికాసం, భాషాభివృద్ధి, నేర్చుకునే రీతులు, బడికి సంసిద్ధత అంశాల ఆధారంగా పరీక్షలు నిర్వహించనున్నారు. 3నుంచి4 ఏళ్లు వయస్సుగల వారికి ఆకుపచ్చ రంగు, 4నుంచి5 ఏళ్లలోపు చిన్నారులకు నీలి రంగు పుస్తకం కార్డు ఇస్తారు. ఏటా జూలైలో ప్రథమ పరీక్ష, డిసెంబర్‌లో ద్వితీయ, తర్వాత సంవత్సరం ఏప్రిల్‌లో తృతీయ పరీక్షలు నిర్వహిస్తారు. అభివృద్ధి పత్రాల విడుదల కార్యక్రమాన్ని ప్రతి ఆంగన్‌వాడీ కేంద్రంలో వేడుకలా నిర్వహించి తల్లితండ్రులను రప్పించాలని ఐసీడీఎస్ అధికారులు భావిస్తున్నారు. అలాగే ఈ కార్డులో కేంద్రానికి చిన్నారులు హాజరైన రోజులు వారి బరువు, పెరుగుదల నమోదు చేసి తల్లిదండ్రుల సంతకాలు తీసుకోనున్నారు. చిన్నారుల అభివృద్ధిని తల్లిదండ్రులకు తెలియజేయడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిచడమేకాక, ఇంటికి, బడికి వారధిగా అంగన్‌వాడీ కేంద్రాలు నిల్వనున్నాయిని అధికారులు అంటున్నారు.



సెంటర్లకు చేరిన పిల్లల అభివృద్ధి కార్డు

రెండోరోజు రైల్వే కాంట్రాక్టర్ల రిలే దీక్ష



హైదరాబాద్ భవన్ వద్ద
రిలే దీక్ష చేపట్టిన రైల్వే కాంట్రాక్టర్లు

అడ్డగుట్ట: తమ డిమాండ్లను ఆమోదించాలని కోరుతూ పది రోజు క్రితం ఆందోళన బాటపట్టిన రైల్వే కాంట్రాక్టర్లు రెండు రోజులుగా రిలే దీక్షకు దిగారు. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్ భవన్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అఫ్సర్ రియాజ్, కార్యదర్శి సురేందర్‌రావు మాట్లాడారు. జూలై 1వ తేదీకి ముందు చేపట్టిన రైల్వే పనుల టెండర్లకు జీఎస్‌టీ వర్తింప వద్దని, ఆ తర్వాత మంజూరైన టెండర్లకు జీఎస్‌టీని ఎండ్ యూజర్ భరించాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షలో రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు రాధాకృష్ణ, పీవీజీఎన్ రెడ్డి, డి.శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రత్నాకర్, కృష్ణారావు, ఎల్ఎన్ రెడ్డి, చిట్టి వీరయ్య, చరన్‌సురేష్, ఆంజనేయులు, ఆశ్రమం, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు వేసేందుకు తవ్విన గుంత



రెండు రోజుల క్రితం బోల్తాపడిన వాహనం(ఫైల్)

సూచిక బోర్డులేవీ?

- ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు
- తాండూరు– వికారాబాద్ రూట్లో తరచూ ప్రమాదాలు
- ఆందోళనలో వాహనదారులు, ప్రజలు

పెద్దేముల్(తాండూరు): తాండూరు– వికారాబాద్ రోడ్డు పనుల వద్ద సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్లు నిబంధనలేవీ పాటించడం లేదని మండిపడుతున్నారు. రెండు రోజుల క్రితం పెద్దేముల్ మండల కందనెల్లి వద్ద వ్యాన్ బోల్తా పడి పలువురికి గాయాలైన విషయం తెలిసిందే. దుగ్గాపూర్– మంబాపూర్ మధ్య జనగాం గేటు సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద కూడా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా రహదారి వెంట సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



కందనెల్లి వద్ద కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ గీతాంజలి తదితరులు

16న 'సూపర్ ఉమెన్ ఇండియా' సదస్సు

సాక్షి,హైదరాబాద్: వచ్చే నెల 16న కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'సూపర్ ఉమెన్ ఇండియా' పేరిట సదస్సు నిర్వహించనున్నట్టు సూపర్ ఇండియా సంస్థ చైర్‌పర్సన్ డాక్టర్ గీతాంజలి తెలిపారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, వాటికి పరిష్కార మార్గాల అన్వేషణ, మహిళా సాధికారత, మహిళలకు స్వయం ఉపాధి ఈ సమావేశ ప్రధాన లక్ష్యమన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లో పలువురు ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలతో కలిసి సదస్సు బ్రోచర్‌ను ఆమె ఆవిష్కరించారు. సదస్సులో పాల్గొన్న మహిళల్లో అర్హులైన వారికి ఏదైనా వ్యాపారం చేసుకొనేందుకు బ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇప్పిస్తామన్నారు. ఆసక్తిగల వారంతా ఉచితంగా సదస్సులో పాల్గొనవచ్చన్నారు.

భగీరథ డెడ్‌లైన్.. అక్టోబర్ 31

- అక్టోబర్ నాటికి పనులు పూర్తి చేయాలి
- ఎన్ని ఇబ్బందులున్నా అధిగమించాలి
- నాణ్యత పాటించని వారిపై చర్యలు 'మిషన్ భగీరథ' సమీక్షలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి
- సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని అధికారులకు ఆదేశం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రతి ఇంటికీ నల్లా ద్వారా నీళ్లు ఇవ్వకుండా ఎన్నికల్లో ఓట్లు అడుగనన్న సీఎం కేసీఆర్ హామీ నెరవేరేలా అక్టోబర్ నెల చివరికల్లా మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని పనులు వేగవంతం చేయాలని సూచించారు. మిషన్ భగీరథ ప్రగతిపై బుధవారం మహబూబ్‌నగర్‌లోని జెడ్పీ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల వారీగా జరిగిన, జరుగుతున్న, చేపట్టవలసిన పనుల వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి, కృష్ణారావు

ఇబ్బందులను అధిగమించాలి

ఎన్ని ఇబ్బందులు వచ్చినా అక్టోబర్ నాటికి పనులు పూర్తి చేసి 2018 జనవరి 1వ తేదీ నుంచి ఉమ్మడి జిల్లా ప్రజలకు మిషన్ భగీరథ నీళ్ల తాపాలనే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, రాజీ పడాల్సిన అవసరం లేదన్నారు. పైప్‌లు వేసి పూడ్చకుండా వదిలేయడంతో కాంట్రాక్టర్లపై మంత్రులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పైప్‌లు వేసిన వెంటనే పూడ్చాలని చెప్పారు. ఇకపై పూడిస్తేనే బిల్లులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 2019లో ఎన్నికలు ఉన్నాయని, ఏడాది ముందుగానే నీళ్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పైప్‌లైన్ల ఏర్పాటుకు జాతీయ రహదారులు, రైల్వే క్రాసింగ్‌లు, భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా అదనంగా ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు అవసరం ఉంటే వాటిప్రతిపాదలను మూడురోజుల్లో కలెక్టర్లకు నివేదించాలని అధికారులకు సూచించారు.

త్వరలోనే పనులు పరిశీలిస్తాం..

త్వరలోనే ఉమ్మడి జిల్లాలో మిషన్ భగీరథ పనులను ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి పరిశీలిస్తామని మంత్రులు చెప్పారు. ఏచిన్న సమస్య లేకుండా అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. సెప్టెంబర్ 1వ తేదీనుంచి గ్రామాల్లో రైతు కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అంతలోపు వ్యవసాయ శాఖ అధికారులు ఆయా గ్రామాల్లో రైతుల సమగ్ర సమాచారాన్ని స్థానిక అధికారులను అందించాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని రెండు మండలాల్లో అక్టోబర్ నాటిని పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అధికారులకు సూచించారు. మన్యంకొండ సంపు పనులను వేగం పెంచాలని చెప్పారు. జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి, గువ్వల బాల్‌రాజు, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ కలెక్టర్ శ్రీధర్, జోగుళాంబ గద్వాల కలెక్టర్ రజత్ కుమార్‌సైనీ, జెడ్పీ సీఈఓ కొమరయ్య పాల్గొన్నారు.

వెండితెర



నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30



పాఠశాలలో మాక్ ఎన్నికలు

బంట్వారం (కోట్‌పల్లి): మండల పరిధిలోని మోత్కుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు మాక్ ఎన్నిక చేపట్టారు. ఓటు హక్కు వినియోగంపై సాధారణ ఎన్నికల మాదిరిగానే నిర్వహించారు. మధ్యాహ్న భోజనం, పచ్చదనం–పరిశుభ్రత, క్రీడలు, క్విజ్ నియోజకవర్గాల పేరుతో పలువురు విద్యార్థులు అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచారు.

Zone Guide

బతుకమ్మ చీరలను పకడ్బందీగా పంపిణీ చేయాలి

ధారూరు: బతుకమ్మ చీరలను డీలర్లు తమ రేషన్ దుకాణాల్లో భద్రంగా ఉంచాలని తహసీల్దార్ గాయత్రి సూచించాచారు. మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం వీఆర్‌ఓలు, రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. బతుకమ్మ చీరలపై ఆమెతో చర్చించారు. మండలానికి 12,935 బతుకమ్మ చీరలు రానున్నాయని, వీటిని రేషన్ దుకాణాలకు పంపిస్తారని వివరించారు. ఈ చీరలను వర్షాలకు తడిసిపోకుండా, ఎలుకలు, పందికొక్కులు పాడుచేయకుండా డీలర్లు వాటిని దుకాణాల్లో జాగ్రత్తగా భద్రపర్చాలని ఆదేశించారు. వచ్చే నెల 10 నుంచి 15వ తేదీ వరకు ఈ చీరలు వస్తాయని, 18న పంపిణీ చేయాల్సి ఉంటుందని చెప్పారు. రేషన్ కార్డుల జాబితాలో శాశ్వతంగా వలస వెళ్లిన, చనిపోయిన వారి వివరాలను ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఐటీడీఏ తహసీల్దార్ భీమయ్యగౌడ్, ఆర్‌ఐ యాదయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ రాములు పాల్గొన్నారు.

సీడీపీఓను కలిసిన అంగన్‌వాడీ కార్యకర్తలు

అనంతగిరి: తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం సీడీపీఓకు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ టీచర్స్‌కు రిటైర్‌మెంట్ బెనిఫిట్ కింద రూ.10 లక్షలు, పింఛన్ నెలకు రూ.6 వేలు, హెల్పర్లకు రూ.5 లక్షలు, నెలకు రూ.3 వేల చొప్పున ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించేందాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు భారతి, ఇందిర, శారద, లక్ష్మి, గిరిజ, వెంకటమ్మ, శ్యామల, స్వరూప, లలితప్రభ తదితరులు ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ధారూరు: బాలల రక్షణ, సంరక్షణకు అధికారులు సమన్వయంగా పనిచేయాలని తహసీల్దార్ గాయత్రి పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల చైల్డ్‌లైన్ సలహామండలి బోర్డు సమావేశ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చైల్డ్‌లైన్ 1098కు గతేడాది 112 కేసులు వచ్చాయని గుర్తు చేశారు. వీటిలో ఎక్కువగా బాల్య వివాహాలు, బాల కార్మికుల కేసులున్నాయని తెలిపారు. వీటి నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నెల్లి జనార్దన్, చైల్డ్‌లైన్ 1098 జిల్లా వెంకటేశ్, ఎంపీడీఓ సబిత, ఎంఈఓ బాబూసింగ్, ఏఎస్‌ఐ అంజయ్య, వైద్యాధికారి మాధవి, ఏపీఎం దేవయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిర, బాలుర వసతిగృహం వార్డెన్ రాములు, చైల్డ్‌లైన్ ప్రతినిధులు రామేశ్వర్, సంజమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ గాయత్రి

'పాత పింఛన్'ను పునరుద్ధరించాలి

వికారాబాద్: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలుచేయాలని బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యదర్శి రమేశ్ మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని పోరాటం చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. మరోసారి ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు ఉద్యోగ సంఘాలు సిద్ధమవుతున్నాయని రు. సెప్టెంబర్ 1వ తేదీ జిల్లాస్థాయిలో చేపట్టే నిరసన ఉంటుందన్నాడు. మద్దతు తెలిపేందుకు వినతిపత్రం ఇచ్చామన్నారు.



వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

బురదమయం..

పలు కాలనీల్లో దెబ్బతిన్న రహదారులు

వికారాబాద్ అర్బన్: పట్టణంలోని సాకేత్‌నగర్, కమలానగర్ కాలనీల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్లన్నీ బురదగా మారి కనీసం మనుషులు నడవటానికి వీలు లేకుండా తయారవుతున్నాయి. ఈ రెండు కాలనీల్లో రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. కాలనీలోకి రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాలనీలలో ఎక్కడ చూసినా బురదతో కూడిన రోడ్లు దర్శనమిస్తున్నాయి. వినాయక ఉత్సవాల సందర్భంగా కూడా పనులు చేపట్టలేదు. బురదమయంగా రోడ్లు మారడంతో పారిశుద్ధ్య సమస్య తలెత్తింది.



కమలానగర్‌లోని నడి రోడ్డులో నిల్చిన వర్షం నీరు



సాకేత్ నగర్‌లోని ఓ రోడ్డు బురదగా మారిన దృశ్యం



సాకేత్ నగర్‌లోని ఓ రోడ్డు దుస్థితి

పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నవాబుపేట: మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో బుధవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శివకుమార్, మండల అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరహరి, ఉపాధ్యాయులు బాలయ్య, జనార్దన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, సంజీవ్, సురేశ్ ఉన్నారు.

కోట్‌పల్లి మండల కార్యవర్గం ఎన్నిక

బంట్వారం (కోట్‌పల్లి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు. సంఘం కోట్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం బుధవారం కోట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కడియాల చంద్రశేఖర్, రామకృష్ణారెడ్డి, నర్సింహులు, రామిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పీఆర్‌టీయూ కోట్‌పల్లి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా విశ్వంపంతులు, అసోసియేట్ అధ్యక్షుడిగా జనార్దన్‌రెడ్డి, కార్యదర్శిగా అనంతపద్మనాభరావు ఎన్నికయ్యారు.

1న సామూహిక సెలవు ప్రకటించాలి

ధారూరు: సెప్టెంబర్ 1వ తేదీన ఉపాధ్యాయులందరికీ సామూహిక సెలవు మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో బుధవారం ఎంఈఓ బాబూసింగ్‌కు వినతిపత్రం అందించారు. మండలంలోని 62 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులంతా ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సామూహిక సెలవులో ఉపాధ్యాయులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సతీశ్‌కుమార్, టీఎస్‌సీపీఎస్‌ఈఏ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.



నవాబుపేట: సభ్యత్వం ఇస్తున్న నాయకులు



ధారూరు: ఎంఈఓకు వినతిపత్రం స్తున్నహెచ్‌ఎంలు

సాక్షి
వికారాబాద్ | గురువారం |
ఆగస్టు | 31 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ PG Diploma in Bio-Informatics (Distance) 2017-18 at OU
→ 65 Technical Superintendent & Medical Attendant Posts at SSC
→ Download NSIC: Accounts Officer Written Exam Admit Card

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘కవిరాజ మార్గం’ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
   1) బెంగాలీ 2) సంస్కృతం
   3) కన్నడం 4) మరాఠి
2. ‘దిల్వారా జైనాలయం’ ఎక్కడ ఉంది?
   1) రాజస్థాన్ 2) గుజరాత్
   3) బెంగాల్ 4) కర్ణాటక
3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
   1) కనోజ్ 2) త్రిపురి
   3) మౌంట్ అబూ 4) ఢిల్లీ
4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
   1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
   3) పొయ్యి సుంకం
   4) తురుష్క దండన సుంకం
5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
   1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
   3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ
6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
   1) సోలంకీలు 2) చౌహాన్‌లు
   3) చందేలులు 4) గహద్వాలులు
7. కింది వాటిలో సరైన జత ఏది?
   1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
   2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
   3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
   4) పైవన్నీ సరైనవే
8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
   1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
   3) ఫిరదౌసి 4) లేన్‌పూల్
9. జతపరచండి.
   రాజవంశం — రాజధాని
   i) చౌహాన్‌లు — a) అన్హిల్‌వాడ్
   ii) పరమారులు — b) ఖజురహో
   iii) సోలంకీలు — c) గౌర్
   iv) చందేలులు — d) ధారానగరం
   v) సేన — e) అజ్మీర్
   1) i-a, ii-b, iii-c, iv-d, v-e
   2) i-e, ii-d, iii-a, iv-b, v-c
   3) i-a, ii-d, iii-c, iv-b, v-e
   4) i-e, ii-d, iii-a, iv-b, v-c
10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
    1) శీలమహాదేవి 2) సంయుక్త
    3) మాచల్దేవి 4) పద్మిని
11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
    1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
    3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194
12. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
    2) షానామా – ఫిరదౌసి
    3) జగన్నాథాలయం – భువనేశ్వర్
    4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్
13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
    1) గజనీ మహమ్మద్
    2) మహమ్మద్ ఘోరి
    3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు
14. ‘ముంజేశ్వర’ చెరువు ఎక్కడ నిర్మించారు?
    1) ధారానగరం 2) ఢిల్లీ
    3) అజ్మీర్ 4) జోధ్‌పూర్
15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
    1) జనానా 2) జిజియా
    3) జౌహార్ 4) సల్లేఖన
16. ‘సమరాంగణ సూత్రధార’ గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
    1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
    3) యోగా అంశాలు
    4) అలంకారశాస్త్ర అంశాలు
17. ‘పంచరత్నాలు’ అనే కవులను పోషించిన వారెవరు?
    1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
    3) విజయసేనుడు 4) జయసింహుడు
18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
    1) సూర్యాలయం (మెంఢోరా)
    2) సూర్యాలయం (అల్మోరా)
    3) సూర్యాలయం (కోణార్క్)
    4) కైలాసనాథాలయం (ఎల్లోరా)
19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
    1) మహాయానం 2) హీనయానం
    3) తాంత్రికయానం 4) వజ్రయానం
20. ‘జ్ఞానమే మోక్షానికి మార్గం’ అని ప్రబోధించిందెవరు?
    1) ఆదిశంకరాచార్యులు
    2) రామానుజాచార్యులు
    3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు
21. ‘ప్రతీహారులు’ అంటే..?
    1) శిల్పులు 2) వ్యాపారులు
    3) నావికులు 4) ద్వార పాలకులు
22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
    1) రాయచూర్ 2) కనోజ్
    3) ఢిల్లీ 4) నవద్వీపం
23. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
    2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
    3) ఉడిపి – కర్ణాటక
    4) విఠలాలయం – హంపీ
24. ‘రాజతరంగిణి’ గ్రంథం ఎవరికి సంబంధించింది?
    1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
    3) సోలంకీలు 4) పరమారులు
25. ‘భారత చరిత్ర పితామహుడు’ ఎవరు?
    1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
    3) కల్హణుడు
    4) మామిడిపూడి వెంకటరంగయ్య
26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
    1) స్వయంవర వివాహం
    2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
    4) ప్రజాపత్య వివాహం
27. మహమ్మద్ బీన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
    1) రాణీబాయి 2) పరిమళదేవి
    3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని
28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
    1) జిమ్మీలు 2) త్రైవైఫ్‌లు
    3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు
29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
    1) కనోజ్ 2) మధుర
    3) ముల్తాన్ 4) స్థానేశ్వరం
30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
    1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
    3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025
31. కింది వాటిలో సరైంది ఏది?
    1) కితాబ్-ఉల్-యామ్ని గ్రంథం – ఉత్బి
    2) కితాబ్-ఉల్-హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
    3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
    4) పైవన్నీ సరైనవే
32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
    1) జయపాలుడు 2) ఆనందపాలుడు
    3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు
33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
    1) ఇండో-గ్రీక్ 2) ఇండో-ఆర్యన్
    3) ద్రావిడ 4) గోథిక్
34. జతపరచండి.
    i) జయనకుడు — a) కుమారపాల చరిత్ర
    ii) రాజశేఖరుడు — b) మాలతీ మాధవం
    iii) హేమచంద్రుడు — c) ప్రబోధ చంద్రోదయం
    iv) భవభూతి — d) పృథ్వీరాజ విజయం
    v) ఆనందవర్ధనుడు — e) కర్పూర మంజరీ
    1) i-e, ii-a, iii-d, iv-c, v-b
    2) i-c, ii-e, iii-b, iv-a, v-d
    3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
    4) i-b, ii-c, iii-a, iv-e, v-d
35. కశ్మీర్‌లోని ‘మార్తాండ సూర్యాలయం’ నిర్మాత ఎవరు?
    1) హరిసింగ్
    2) లలితాదిత్య ముక్తాపీడుడు
    3) బాలాదిత్య 4) జయపాలుడు
36. ‘శిలా నిర్మిత సుందరనగరం’ అని దేన్ని పిలిచేవారు?
    1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
    3) జైపూర్ 4) జోధ్‌పూర్
37. ‘ఖండన ఖండఖాద్యం’ గ్రంథకర్త ఎవరు?
    1) శ్రీహర్షుడు 2) దండి
    3) పద్మగుప్తుడు 4) కల్హణుడు
38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
    1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
    3) వరుణుడు 4) బ్రహ్మ
39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
    1) ఛంధేల 2) సోలంకీ
    3) పాల 4) పరమార
40. ‘అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం’ అని అన్నదెవరు?
    1) జె.ఎన్. సర్కార్
    2) రాధాకుముద్ ముఖర్జీ
    3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్
41. హర్షుడి పాలనాకాలం ఏది?
    1) క్రీ.శ. 606 - 647
    2) క్రీ.శ. 606 - 656
    3) క్రీ.శ. 606 - 666
    4) క్రీ.శ. 600 - 647
42. ‘సూర్య శతకం’ రాసిందెవరు?
    1) బాణుడు 2) మతంగ దివాకరుడు
    3) భర్తృహరి 4) మయూరుడు
43. కింది వాటిలో సరికాని జత?
    1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
    2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
    3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
    4) కాదంబరి గ్రంథం – బాణుడు
44. హర్షుడి తొలి రాజధాని ఏది?
    1) కనోజ్ 2) ఉజ్జయిని
    3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం
45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
    1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
    3) సి-యూ-కి 4) ఫో-కో-కి
46. ‘సకలోత్తరాపథేశ్వరుడు’ అనేది ఎవరి బిరుదు?
    1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
    3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు
47. హర్షుడి వంశం ఏది?
    1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
    3) ప్రతీహార 4) గహద్వాల
48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
    1) నాగానందం 2) చండీ శతకం
    3) రత్నావళి 4) ప్రియదర్శిక
49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
    1) యమున 2) గోమతి
    3) నర్మద 4) కావేరి
50. ‘రాజశ్రీ’ ఎవరు?
    1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
    3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి
51. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
    2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
    3) గృహవర్మ – మౌఖరి వంశం
    4) పైవన్నీ సరైనవే
52. జతపరచండి.
    పదజాలం
    i) రాజస్తానీయ
    ii) మహాబలాధీకృత
    iii) భాండాగారాధీకృత
    iv) తుల్యమేయ
    v) ధ్రువాధికరణ
    అర్థం
    a) కోశాధికారి
    b) అమ్మకం పన్ను
    c) పన్ను వసూలు చేసే అధికారి
    d) సేనాపతి
    e) విదేశీ వ్యవహారాలు
    1) i-e, ii-d, iii-c, iv-b, v-a
    2) i-e, ii-b, iii-c, iv-d, v-a
    3) i-c, ii-d, iii-a, iv-b, v-e
    4) i-e, ii-d, iii-a, iv-b, v-c
53. సి-యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
    1) ఉల్లి, వెల్లుల్లి
    2) మిరపకాయ, కందిపప్పు
    3) అల్లం, మెంతులు
    4) పెసరపప్పు, మినప పప్పు
54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
    1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
    3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు
55. ‘దానధర్మ క్షేత్రం’ అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) కనోజ్ 2) అజ్మీర్
    3) ప్రయాగ 4) శ్రీనగర్
56. హర్షుడి తండ్రి ఎవరు?
    1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
    3) ప్రభాకర వర్ధనుడు
    4) భాస్కర వర్మ
57. కింది వాటిలో సరైన జత ఏది?
    1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
    2) కామరూప – అసోం
    3) సోమోద్భవ – నర్మదా నది
    4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ

ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

పదో తరగతి
బయాలజీ
ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	100%	40

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు 4×4=16. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 2×6=12 వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 1×7=7. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. ½×10=5.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K

Director,
DBS, Hyderabad

M

B
POs, Clerks
Special

1 . man mayThe Banking Ombudsible to issue CP. reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2 . ing set upWho7among the follow . 500 wiCurrency note of Rs. the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3 . wing canWho8among the follo . forms areWhich of the following issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4 . d balanceAs per the latest audited sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5 . unt notCompensation amount exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6 . PriorityAs per Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7 Who among the following have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8 Who among the following forms are used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9 . N CARDIf the fourth letter in PAN per is the 'P' then it denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

1 0 registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

1 1 nsUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

1 2 a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

1 3 ds for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

1 4 our-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

1 5 NIXI stands for:
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

1 6 f the US The present chairman of Federal Reserve is:
a) Alan Greenspan
b) Gordon Brown
c) Janet Yellen d) George Bush
e) Ben Bernanke

1 7 orporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
a) Aadhar b) Saksham
c) Swadhan d) Shakthi
e) Pradhan


1 8 rdinance amending Securities Contracts (Regulation) Act, 1956 deals with:
a) Operations of foreign mutual funds in India
b) Rules and regulations for issue of different securities in the capital market
c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
d) Process of converting paper based securities into electronic form
e) Only a & b

K

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log



b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



ఔనా!




డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం

కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



సిగ్నళ్ల పరిశీలన



ఎన్టీఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సిగ్నళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

అనంతగిరి(వికారాబాద్): వికారాబాద్ పట్టణంలోని పలు చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన సిగ్నల్స్‌ను ఎస్పీ అన్నపూర్ణతో కలిసి కలెక్టర్ దివ్య దేవరాజన్ బుధవారం పరిశీలించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో, బీజేఆర్ చౌరస్తాలో, ఎంఆర్‌పీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సిగ్నళ్లను, పరిసర ప్రాంతాలను, ట్రాఫిక్‌ను పరిశీలించారు. అక్కడ అధికారులతో పలు విషయాలపై చర్చించారు. సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసినా.. వీటిని ఇంకా ప్రారంభిచలేదు. తహసీల్దార్ చిన్నప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, టీపీఓ మాధవి, ఎస్పీ సీఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

సాక్షి,హైదరాబాద్: ఐఐఈటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు ఆ సంస్థ కో ఆర్డినేటర్ అబుద్ బుధవారం తెలిపారు. కంప్యూటర్, డీటీపీ, మల్టీమీడియా, పీపీటీ, నర్సరీ టీచర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇంటర్ పాసై 18 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు ఉన్న నిరుద్యోగులు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుంది.

చెరుకు సుధాకర్ ఉద్యమ స్ఫూర్తిని పాఠ్యాంశాల్లో చేర్చాలి

సాక్షి,హైదరాబాద్: డాక్టర్ చెరుకు సుధాకర్ లాంటి నిజాయితీ గల ఉద్యమకారుడి గురించి భావితరాలకు తెలిసేందుకు ఆయన జీవిత, ఉద్యమ చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చాలని తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ (టీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమాదిగ పేర్కొన్నారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలను విద్యార్థులు కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. భాస్కర్‌గౌడ్, ప్రవీన్, నరేష్, సత్యనారాయణ, ప్రవీణ్, నరేందర్ పాల్గొన్నారు.

పట్టించుకోని తీరు..
ఆగని పోరు

- 15 రోజులుగా కొనసాగుతున్న సమ్మె
- 'సెర్ప్'లో స్తంభించిన సేవలు
- సమస్యల పరిష్కారానికి సిబ్బంది డిమాండ్



వికారాబాద్‌లో బుధవారం 15వ రోజు సమ్మె చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

అనంతగిరి:

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో పనిచేస్తున్న మండల స్థాయి అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు 15 రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా మండల సమాఖ్యల్లో ఈ నెల 16 నుంచి సేవలు నిలిచిపోయాయి. వీరంతా వికారాబాద్‌లోని ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట నిత్యం నిరసన వ్యక్తంచేస్తున్నారు. జిల్లాలోని మొత్తం 48 మంది ఉద్యోగులు ఆందోళనలో పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను చైతన్యం చేసి, వారికి ఆర్థిక వనరులు సమకూర్చే విధంగా, వారికి ఆర్థిక తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో.. 2002లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం వీరిని విధుల్లోకి తీసుకుంది. అనంతరం వచ్చిన మార్పులతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో దీన్ని ఇందిరాక్రాంతి పథం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థగా మార్చారు. దీని ఆధ్వర్యంలో మహిళా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు రుణాలివ్వడం, మహిళాభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిండం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మండల సమాఖ్యలో అధ్యక్షురాలు, కోఆర్డినేట్ చేసేందుకు ఏపీఎం ఉంటారు. మండల స్థాయిలో రుణాలకు సంబంధించిన వివరాలు గ్రాడింగ్ చేయడం, మహిళలకు అందించే రుణాలు, వారు చెల్లించేలా చూసేందుకు అకౌంటెంట్, ప్రతి గ్రామంలోని మహిళా సంఘాల రుణాలు రికవరీ తదితర వివరాల నమోదుతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి నుంచి వచ్చే సమాచారాన్ని గ్రామాల్లోకి చేరవేసేలా ప్రతి మండల సమాఖ్యలో ఒక కంప్యూటర్ ఆపరేటనర్ పని చేస్తున్నారు.

నిలిచిపోయిన సేవలు..

వీరి సమ్మెతో కార్యాలయాల్లో సేవలు ఆగిపోయాయి. కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెట్లు సమ్మెలో ఉండటంతో ఆన్‌లైన్ సేవలు, స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ సేవలు, యూసీలు, లోన్ డాక్యుమెంటేషన్, కొత్త సంఘాల ఏర్పాటు, తొలగింపు, పైకార్యాలయాల నుంచి వస్తున్న మెయిల్ సమాచారం, మండల సమాఖ్య పుస్తక నిర్వహణ, సమావేశాల్లో మినిట్స్ రాయడం తదితర సేవలు నిలిచిపోయాయి. ప్రస్తుతం వీరి వేతనాలు ఒక్కో జిల్లా, ఒక్కో మండలంలో ఒక్కో రకంగా ఉన్నాయి. జిల్లాలోని అటెండర్లకు రూ.2,500 నుంచి రూ.4 వేల వరకు ఉంది. ఆపరేటర్లకు రూ.3,900 నుంచి రూ.6 వేల వరకు, అకౌంటెంట్లకు రూ.4,500 నుంచి రూ.6,800 వరకు ఇస్తున్నారు. పన్నెండేళ్లుగా అరకొర వేతనాలతో బతుకీడుస్తున్నామని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

సెర్ప్ ఉద్యోగుల డిమాండ్లు..

- సెర్ప్ హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలి.
- కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలి.
- అటెండర్లకు కనీసవేతనం రూ.10,500 ఇవ్వాలి.
- ఆరోగ్య భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలి.
- క్యాడర్ ఫిక్స్ చేసిన జాబ్‌దార్లు ఏర్పాటు చేయాలి.

జీతాలు పెరగడం లేదు



ఏళ్ల తరబడి అరకొర వేతనంతో పనిచేస్తున్నాం. వేతనాలు పెంచాలని అనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించాం. అయిన ఫలితం లేవకపోవడంతో సమ్మె చేస్తున్నాం. ఇప్పటికై న ప్రభుత్వం మాకు న్యాయం చేయాలి. ఖర్చులు పెరుగుతున్నాయి తప్ప జీతాలు మాత్రం పెరగడం లేదు.

– నసీమా ఖానమ్, సెర్ప్ నాయకురాలు

ఉద్యోగ భద్రత కల్పించాలి



15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నాం. వేతనాలు పెంచాలని కోరుతున్నాం. ప్రభుత్వం అన్ని శాఖల్లో వారికి వేతనాలు పెంచుతోంది కానీ మాకు మాత్రం పెంచడం లేదు. రాష్ట్ర స్థాయిలో సమ్మె చేస్తున్నాం. ఇప్పటికైనా ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలి.

– చిరంజీవి, సెర్ప్ ఉద్యోగుల సంఘం నేత

క్రికెట్ క్రీడాకారుల ఎంపిక పూర్తి

అనంతగిరి(వికారాబాద్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వికారాబాద్ జోన్ క్రికెట్ జట్లను ఎంపిక చేశామని జోనల్ కార్యదర్శి నర్సింహులు తెలిపారు. అండర్ –14, అండర్ –17 విభాగాల్లో ఆయా పాఠశాలలకు చెందిన క్రీడాకారులకు బ్లాక్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు నిర్వహించి 16 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వికారాబాద్, పూడూర్, నవాబ్‌పేట మండలాలకు చెందిన ఆయా పాఠశాలల విద్యార్థులు సెలెక్షన్స్‌లో పాల్గొన్నారు.

అండర్ – 14 జట్టుకు ఎంపికైన వారు..

రోహిత్, విజయ్, గిరీష్, అఖిల్‌రాజ్, శశిధర్‌రెడ్డి, రాహుల్, ఉమర్ ఖాన్, ఉదయ్‌కిరణ్, రవితేజ, నరేష్, వెంకట్‌రెడ్డి, నిధిష్, గోవర్ధన్‌రెడ్డి, శశాంక్‌గౌడ్, రియాన్, శ్రీకాంత్‌లు ఉన్నారు.

అండర్– 17 క్రికెట్ జట్టులో

తరుణ్‌నాయక్, ఇర్ఫాన్‌అలీ, సోమ్‌సుజిత్, వేణుగోపాల్, ఉదయ్‌కిరణ్, యశ్వంత్‌రెడ్డి,సునీల్, సమీర్, రాకేష్, అల్తాఫ్ ఖాన్,రోషన్‌ఖాన్,అబ్దుల్,మహేష్,ఎలియాస్, జ్ఞానేశ్వర్‌రెడ్డి,సురేష్ ఎంపికయ్యారు.

నేడు కబడ్డీ జట్ల ఎంపిక..

అండర్– 14, అండర్– 17 బాలికల, బాలుర వికారాబాద్ జోన్ కబడ్డీ జట్ల ఎంపికను గురువారం నిర్వహించనున్నట్లు సెలెక్షన్స్ కమిటీ కార్యదర్శి నర్సింహులు తెలిపారు. జోనల్ పరిధిలోని వికారాబాద్, పూడూర్, నవాబ్‌పేట మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనాలని కోరారు. వికారాబాద్‌లోని బ్లాక్ గ్రౌండ్‌లో క్రీడాకారుల ఎంపిక ఉంటుందని తెలిపారు. క్రీడలకు హాజరయ్యే విద్యార్థులు ఆధార్, బోనోఫైడ్ తీసుకుని ఉదయం 9 గంటలకు బ్లాక్‌గ్రౌండ్‌కు చేరుకోవాలన్నారు.



అండర్-14 వికారాబాద్ జోన్ జట్టు



అండర్-17 వికారాబాద్ జోన్ జట్టు

క్రీడల్లోనూ రాణించాలి



క్రీడాకారులతో హరీశ్వర్‌రెడ్డి తదితరులు

కుల్కచర్ల(పరిగి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు హరిశ్వర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చౌడాపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని రకాల సదుపాలు కల్పిస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దోమ, కుల్కచర్ల, పరిగి మండలాలకు చెందిన అండర్– 17 బాలబాలికలు పోటీల్లో పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో వైఎస్

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య
- వికారాబాద్‌లో కార్యకర్తల సమావేశం

అనంతగిరి(వికారాబాద్): గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య అన్నారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైఎస్ వర్ధంతి సందర్భంగా అన్ని మండల కేంద్రాల్లో సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఎంతో మంది ప్రజలు, అభిమానులు వైఎస్‌ను గుండెల్లో పెట్టుకుని ఆరాధిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వసంత్‌కుమార్, కార్మిక విభాగం అధ్యక్షుడు ల్యాగల శివ, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సాయి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెనర్జి, యువజన విభాగం అధ్యక్షుడు రవీందర్, అరవింద్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్య

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



దౌల్తాబాద్: మండల కేంద్రంలో నీలకంఠస్వామి దేవాలయం దగ్గర విద్యుత్ తీగలు ప్రమాదకరంగా చేతికి అందేవిధంగా వేలాడుతున్నాయి. ట్రాన్స్‌కో అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9494018280

మరుగున పడుతున్నాయ్

గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారుల ఆర్భాటం

తీరా నిర్మించాక బిల్లుల చెల్లింపులో జాప్యం

డబ్బులు అందక లబ్ధిదారుల ఇక్కట్లు



మరుగుదొడ్డి నిర్మాణానికి తీసిన గుంత

దౌల్తాబాద్: 'మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగిద్దాం.. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుదాం.. బహిరంగ మలవిసర్జన ఒక సాంఘిక దురాచారం..' అంటూ అధికారులు ప్రకటనలతో ఊదరగొట్టారు. గ్రామాల్లో స్వచ్ఛ భారత్ పేరిట గోడలపై రాతలతో ముంచెత్తారు. పెద్దపెద్ద బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించారు. మరుగుదొడ్లు కట్టుకుంటే బిల్లులు చెల్లిస్తామని హామీలు గుప్పించారు. దీంతో జనం పనులు ప్రారంభించారు. పునాదులు తీశారు.. మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. తీరా నెలలు గడుస్తున్నా అధికారులు మాత్రం బిల్లులు చెల్లించడం లేదు. దీంతో పథకం కాస్తా పునాదులకే పరిమితమైంది. లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకపోవడంతో మిగతా వారు నిర్మాణాలకు ముందుకు రావడం లేదు. నిర్మల్ భారత్ అభియాన్, స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారులు చర్యలకు ఉపక్రమించారు. గుంతలు తవ్వుకోండి..వెంటనే బిల్లులు ఇప్పిస్తామని చెప్పారు. అయితే, అడుగుభాగంలో రింగులు వేసేందుకు గుంతలు తవ్వి ఏడాది గడుస్తున్నా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించలేదు. కొందరు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశారు. నిర్మాణాల్లో సవాలక్ష నిబంధనలు పాటించాలంటున్న అధికారులు బిల్లులు ఇప్పించడంలో మాత్రం చొరవ చూపడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సమస్యతీవ్రంగా ఉంది. మొదటి విడతగా ఏడాదిన్నర క్రితం సురాయిపల్లి, నందారం, గుండేపల్లి గ్రామాలను ఎంపిక చేశారు. గ్రామానికి 250 మరుగుదొడ్లు మంజూరు వగా ఏడాది క్రితం సుమారు 50శాతం మంది గుంతలు పూర్తి చేసి సిమెంట్ రింగులు సైతం వేశారు. వీరికి బిల్లులు ఇవ్వడంలో అధికారులు మీనామేషాలు లెక్కిస్తున్నారు. ఇప్పడేమో అధికారులు.. మరుగుదొడ్లు నిర్మించుకోండి.. బిల్లులు వెంటనే చెల్లిస్తామని చెబుతున్నారు. ఇటీవల నందారం గ్రామాన్ని సంపూర్ణ మరుగుదొడ్డి నిర్మాణం గ్రామం (ఓడీఎఫ్) గ్రామంగా ఎంపిక చేశారు. ఇంకా 70శాతం మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి కాలేదు. ఇసుక కొరతతో నెమ్మదిగా సాగుతున్నాయి. దౌల్తాబాద్, కుప్పగిరి గ్రామాల్లో లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకుని బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో మరుగుదొడ్లు నిర్మించిన వారికి బిల్లులు ఇవ్వలేదు.. తాము ఎలా నిర్మించుకోవాలని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

టీకాలతో రోగాలు దూరం



టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

దౌల్తాబాద్: ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పశువులకు రోగాలు వస్తాయని.. ముందస్తుగా టీకాలు వేయిస్తే వ్యాధులను దూరం చేయవచ్చని పశువైద్యాధికారి మునిరొద్దీన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో 250 పశువులకు టీకాలు వేశారు. ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిబ్బంది సత్యనారాయణరెడ్డి, నజీర్ ఉన్నారు.

పూజలందుకుంటున్న గణనాథుడు



గాంధీనగర్‌లో గణనాథుడు

కొడంగల్ రూరల్: గణనాథులు పూజలందుకుంటున్నారు. మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుడికి బుధవారం రాత్రి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిరోజూ వినూత్నంగా పూల మాలలతో అలంకరిస్తూ పార్వతీతనయుడిని భక్తులు కొలుస్తున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

మహిళలకు మొక్కల పంపిణీ

కొడంగల్: మండల మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు ఆనందమ్మ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాలప్ప, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మూడోరోజూ కొనసాగిన నిరసన



కొడంగల్: మౌన ప్రదర్శనలో సిబ్బంది



దౌల్తాబాద్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కోఆర్డినేటర్లు

కొడంగల్: సాక్షర భారత్ ఉద్యోగుల నిరసన మూడోరోజు బుధవారం కొనసాగింది. అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, రుద్రారం సర్పంచు దామోదర్‌రెడ్డి, టీడీపీ నాయకుడు రాజశేఖర్ రెడ్డి, సీపీఎం నాయకుడు బుస్స చంద్రయ్య తదితరులు వీరికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాక్షర భారత్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని పెంచాలని చెప్పారు. మండల కోఆర్డినేటర్ వేతనం రూ.30వేలు, గ్రామ కోఆర్డినేటర్ల జీతం రూ.10వేలకు పెంచాలని కోరారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ కృష్ణంరాజు, గ్రామ కోఆర్డినేటర్లు శేఖర్, పకీరప్ప, చిన్నయ్య, భీమప్ప, వెంకటయ్య, ఫరీదా, జయశాంత, రుక్మిణి, బాలప్ప, సావిత్రి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: సాక్షరభారత్ సిబ్బంది తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మె బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ కోఆర్డినేటర్ల సంఘం అధ్యక్షుడు యాదిరెడ్డి మాట్లాడుతూ..సర్కార్ స్పందించి తమకు వేతనాలను పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమను తొలగించేందుకు కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ధర్నాకు ఎంపీపీ నర్సింగ్‌భాన్‌సింగ్, సర్పంచులు కాశప్ప, నర్సప్ప మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్ సూర్యనారాయణరావుకు వినతిపత్రం అందజేశారు.మండల కోఆర్డినేటర్ వెంకటేష్, కోఆర్టినేటర్లు పకీరప్ప, అనంతప్ప, రవీందర్‌రెడ్డి, స్వాతి, సంగీత, గౌరమ్మ ఉన్నారు.

ఏబీవీపీ నగర కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

కొడంగల్: అఖిల భారత విద్యార్థి పరిషత్ నగర కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కమిటీ నగర కార్యదర్శిగా రవికుమార్, నగర ఉపాధ్యక్షులుగా మహేశ్వరి, అరవింద్, నరేష్, అశోక్, సంయుక్త కార్యదర్శులుగా అనిల్, మోహన్, చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా శిరీష, అమరేష్, నందిని, రమేష, మహేష్, ప్రియాం క, మహిళా కన్వీనర్‌గా శిరీష ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లోకల్ వాయిస్

కరెంట్ కష్టాలు తీర్చండి



మాది గోకఫసల్వాద్ గ్రామం. ఊర్లో రెండు రోజులుగా కరెంట్ లేకపోవడంతో రాత్రి పూట ఇబ్బందులు పడుతున్నాం. కనీసం సెల్‌ఫోన్లకు సైతం చార్జింగ్ లేదు. అధికారులను అడిగితే సరైన స్పందన లేదు. తాగడానికి నీళ్ల లేక ఇక్కట్ల పాలవుతున్నాం. అధికారులు స్పందించాలి.

-వీరేందర్‌గౌడ్, గోకఫసల్‌వాద్

లైట్లకు మరమ్మతులు చేయండి



దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేపట్టాలి. నాలుగైదు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన హైమాస్ట్‌లైట్లు నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో రాత్రి సమయాల్లో ఇబ్బందులు తప్పడం లేదు. లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతుంది. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

-కృష్ణ, దౌల్తాబాద్



విద్యార్థులకు యూనిఫాం అందజేత



యూనిఫాం అందజేస్తున్న దృశ్యం

బొంరాస్‌పేట:మండల పరిధిలోని దుద్యాల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఎంపీపీ మేర్గు మంగమ్మ పాఠశాలలోని 240మంది విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సీఆర్‌పీ శశివర్ధన్, హెచ్‌ఎం నెహ్రూచవాన్, టీడీపీ నాయకుడు వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మేకపిల్ల మృత్యువాత



పెద్దేముల్: కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఓ మేకపిల్ల విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. ఈ సంఘటన పెద్దేముల్ మండలంలోని మారేపల్లిలో చోటుచేసుకుంది. గ్రామం మధ్యలో కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితి దాపురించిందని బాధితుడు మహబూబ్‌కు ఆవేదన వ్యక్తంచేశాడు. మేక మృతితో తనకు రూ.5 వేల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వికారాబాద్: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు, ఇన్‌చార్జి ఎంపీడీఓ నర్సిములను బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఆస్పత్రికి వెళ్లే దారి ఇలా..

కొడంగల్:మండల పరిధిలోని అంగడిరాయిచూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారి బురదమయంగా, గుంతలుగా మారింది. గ్రామం నుంచి సమీపంలో ఉన్న ఆస్పత్రికి వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు.

36 వేల మందికి బతుకమ్మ చీరలు



సమస్యలు వివరిస్తున్న రేషన్ డీలర్లు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాములు

తాండూరు: దసరా పండుగ సందర్భంగా నిరుపేద మహిళలకు 36,082 బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ రాములు తెలిపారు. మండల పరిషత్‌లోని ఠాగూర్ హాల్‌లో ఈ మేరకు బుధవారం రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ప్రతీ గ్రామంలో రేషన్ డీలర్ ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతామన్నారు. ఇందుకోసం గ్రామ సంఘం సభ్యురాలు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఏలతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తాండూరు పట్టణంలో 19,793, గ్రామీణ ప్రాంతాల్లో 16289 చీరలను పంపీణీ చేయనున్నట్లు వివరించారు. కుల మతాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపట్టబోతున్నట్లు వివరించారు. ఎంపీడీఓ జగన్మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్, మేనేజర్ రాములు ఉన్నారు.

రేషన్ డీలర్ల ఆందోళన..

చీరల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో రేషన్ డీలర్లు ఆందోళన చేపట్టారు. ప్రతి నెల తాము సరఫరా చేస్తున్న రేషన్ సరుకులలో కమీషన్ నామమాత్రంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోగా, అదనంగా చీరల పంపిణీలో భాగస్వామ్యం చేయడం సరికాదని మండిపడ్డారు. సమస్య ఉంటే తెలియజేయాలని తహసీల్దార్ సూచించారు.

Zone Guide

కొడంగల్‌ను అభివృద్ధి చేయాలి



గ్రామ కమిటీతో టీజేఏసీ నాయకులు

దౌల్తాబాద్:వెనుకబడిన కొడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని టీజేఏసీ నియోజకవర్గ కన్వీనర్ అంగడిరాయిచూర్ కిష్టప్ప పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బిచ్చాల గ్రామంలో టీజేఏసీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైసల్లో వాటా.. పాలనలో భాగం తెలంగాణ ప్రాంత ప్రజలకు దక్కాలనేదే ఉద్యమ ఆకాంక్ష అని అన్నారు. ఎన్నికల ముందు ఇక్కడి ప్రాంత ప్రజలకు ఇచ్చిన అధికార పార్టీ, ప్రతిపక్ష ఎమ్మెల్యే వాటిని నెరవేర్చడం లేదని మండిపడ్డారు. గ్రామ కమిటీ గౌరవ చైర్మన్‌గా వెంకటప్ప, చైర్మన్‌గా చాకలి వెంకటేష్, కన్వీనర్‌గా నర్సింలు, కోఆర్డినేటర్‌గా చెన్నప్ప, అధికార ప్రతినిధిగా శేఖర్, కోచైర్మన్‌గా అలెగ్జాండర్, కోకన్వీనర్‌గా బస్వరాజ్, సభ్యులుగా రాజు, వెంకటప్ప, అశోక్, ఉషాకిరణ్, నరేష్, రాము, అనిల్, మోహన్‌ను ఎన్నుకున్నారు.

చెత్త రిక్షాలు పంపిణీ



రిక్షాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కొడంగల్: చెత్తసేకరణ రిక్షాలను అధికారులు పంపిణీ చేశారు. బుధవారం ఎంపీపీ దయాకర్‌రెడ్డి, ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు 36ను అందజేశారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద తొలిసారిగా కొడంగల్‌కు రిక్షాలు వచ్చాయి. అధికారులు పలు గ్రామాల సర్పంచులకు వాటిని అందజేశారు. ఈఓపీఆర్‌డీ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, మల్లీశ్వరీ, మొగులప్ప పాల్గొన్నారు.

టేకు మొక్కల పంపిణీ



టేకు మొక్కలను అందిస్తున్న ఎంపీపీ మంగమ్మ

బొంరాస్‌పేట:మండలానికి హర్యాన రాష్ట్రం నుంచి 30వేల టేకు మొక్కలు బుధవారం సరఫరా అయ్యాయి. వాటిని ఎంపీపీ మంగమ్మ ఆయా గ్రామాల రైతులకు అందజేశారు. హరితహారంలో భాగంగా పొలాల్లో, ఇంటి పరిసరాల్లో టేకు మొక్కలు పెంచుకునేందుకు టేకువేర్లు అందిస్తున్నామని ఎంపీపీ అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఈఓలు రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్ టీకా ఇప్పించాలి



టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

బొంరాస్‌పేట:తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా మీజిల్స్, రుబెల్లా (ఎమ్మార్) టీకా ఇప్పించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రవీంద్రయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రేగడిమైలారం ఎంపీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు రవీంద్రయాదవ్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన టీకా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల వయసున్న చిన్నారులకు ఈ టీకా మందు ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ, హెచ్‌ఎం వెంకటేశ్, ఉపాధ్యాయులు మల్లికార్జున్, జయశ్రీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఫోన్ నంబర్లు

దౌల్తాబాద్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమాచారం

కుదురుమళ్ల	వెంకటయ్య	7095503946
బాలంపేట	శ్రీనివాస్‌రెడ్డి	7095503952
నందారం	శ్రీనివాస్	7095503936
ఇండాపూర్	మల్లప్ప	7095504483
గోకఫసల్‌వాద్	అనంతయ్య	7095503945
పోల్కంపల్లి	సురేందర్‌రెడ్డి	7095503943
తిమ్మారెడ్డిపల్లి	రాములు	7095503948
దేవర్‌ఫసల్‌వాద్	అనిత	7095503944
గుండేపల్లి	వెంకటేష్	7095503950
సురాయిపల్లి	యశోద	7095503947
టెక్నికల్ అసిస్టెంట్లు...		
వీరేశలింగం		7095503941
ఆంజనేయులు		7095559720
ఇషాక్‌హెరాల్డ్		7095550119
నర్సింలు		7095512678



ఎన్నాళ్లీ దుర్గంధం..!



పారిశుద్ధ్యం లోపించింది. పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. స్థానికులు రోగాలపాలవుతున్నారు. పక్క ఫొటోలో కనిపిస్తున్న దుర్గంధం పరిగి పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ కాలనీలోనిది. ఇళ్లమధ్య మురుగు నిలుస్తుండటంతో దుర్గంధం వ్యాపిస్తున్నదని కాలనీ వాసులు చెబుతున్నారు. అధికారులు స్పందించి మురుగు చేరకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. - పరిగి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90102 99041

భోజనానికీ ఆధార్!

- పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ఆధార్ తప్పనిసరి
- అక్రమాలకు చెక్ పెట్టేందుకే..
- ఇప్పటి వరకు 87 శాతం సీడింగ్ పూర్తి
- నేటితో ముగియనున్న అనుసంధానం..

దోమ:

ప్రస్తుతం మన జీవనంలో ఆధార్ కార్డు భాగమైపోయింది. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు, తదితర పనులకు ఆధార్ కార్డు తప్పనిసరైంది. తాజాగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆధార్ లింకు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ కార్డు ఉంటేనే మధ్యాహ్న భోజనం, దుస్తులు, పుస్తకాల పంపిణీ తదితరవి అందిస్తారు. 1 నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పాఠశాలలో ఆధార్ వివరాలు నమోదు చేసుకోవాలి. ఆధార్ వివరాలు నమోదు చేసుకున్న వారికే మధ్యాహ్న భోజనం అందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారిచేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. గురువారం నాటితో అనుసంధానం ప్రక్రియ



మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

ముగియనుంది. మండలంలో మొత్తం 70 పాఠశాలలు ఉన్నాయి.అందులో 10 ఉన్నత పాఠశాలలు, 8 ప్రాథమికోన్నత, 52 ప్రాథమిక పాఠశాలల్లో మొత్తం 6,775 మంది విద్యార్థులు విద్యనభ్యాసిస్తున్నారు. ప్రతి పాఠశాలలో ఆధార్ నమోదు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. మండలంలో ఇప్పటి వరకు 87 శాతం ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తయింది. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల ఎస్ఎంసీ కమిటీ, ప్రధానోపాధ్యాయులు నిర్వహించగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు భరిస్తుంది.ఎక్కడ అక్రమాలు జరగకుండా నివారించేందుకు ఆధార్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో రోజూ విద్యార్థుల హాజరు ప్రకారం బియ్యం తూకం వేసి మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ మధ్యాహ్న భోజనంలో అక్కడక్కడా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినవస్తున్నాయి. ఆధార్ సీడింగ్‌తో ఇక నుంచి బియ్యం లెక్కలు పక్కగా ఉండే అవకాశాలు ఉన్నాయి.

వంద శాతం నమోదు చేస్తాం



మండలంలో ఇప్పటి వరకు 87 శాతం విద్యార్థుల ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తయింది. తల్లిదండ్రులకు అవగాహన లోపంతో కొంత మంది విద్యార్థులకు ఆధార్ కార్డులు తీయించలేకపోయారు. వారిని గుర్తించి ఆధార్ కార్డును తీసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మండలంలో విధించిన గడువులోగా వంద శాతం నమోదు చేస్తాం.

– హరిశ్చందర్, మండల విద్యాధికారి, దోమ

న్యూస్ బాక్స్

పాంబండ దేవాలయ కమిటీ ఎన్నిక

కుల్కచర్ల: బండవెల్కిచర్లలోని పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీని బుధవారం ప్రకటించారు. దేవాలయం కమిటీ చెర్మన్‌గా బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన బాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా రాములు, లక్ష్మి, సర్వోత్తమరెడ్డి, డి.రాములు, సుర్యప్రకాశ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం వారు దేవాలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు హరీశ్వర్‌రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రామలింగం, ఎంపీటీసీ సభ్యుడు రాములు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



దేవాలయం ప్రాంగణంలో సమావేశం..

రుణాలు సకాలంలో చెల్లించండి

పూడూరు:పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని బ్యాంకు మేనేజర్ వరప్రసాద్ అన్నారు. బుధవారం కంకల్ ఎస్బీఐ బ్యాంకులో మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు సమన్వయంతో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. బ్యాంకు పరిధిలో 132 సంఘాలు రుణాలు తీసుకున్నాయని అందులో 78 సంఘాలు తిరిగి చెల్లించడం లేదన్నారు. పూడూరు ఏపీఎం కొమురయ్య మాట్లాడుతూ రుణాలు సకాలంలో చెల్లించాలని లేకుంటే వచ్చేరాయితీలు నిలిపివేస్తారన్నారు.



మాట్లాడుతున్న మేనేజర్

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

- మూడో రోజుకు చేరిన సాక్షర భారత్ కోఆర్డినేటర్ల సమ్మె

పరిగి:

ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని సాక్షరభారత్ కోఆర్డినేటర్ల సంఘం నాయకులు అన్నారు. బుధవారం మూడో రోజు సమ్మెను కొనసాగించారు. పరిగి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ కో ఆర్డినేటర్లకు రూ. 10500 ఇవ్వాలని, మండల కోఆర్డినేటర్లకు రూ.25000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం నెలనెలా అందజేయలన్నారు. సాక్షరభారత్ కార్యక్రమాన్ని రద్దు చేయకుండా అక్షరాస్యతా కార్రృమాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. మండల, గ్రామ కో–ఆర్డినేటర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. హెచ్ఆర్ పాలసీతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, మండల పరిధిలోని ఆయా గ్రామాల సాక్షర భారత్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



పరిగి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దీక్షలు కొనసాగిస్తున్న సాక్షరభారత్ కోఆర్డినేటర్లు

ఈత మొక్కలు నాటాలి

దోమ: మండలంలోని ప్రతి గ్రామంలో ఈత మొక్కలు నాటాలని ఆబ్కారీ సీఐ చంద్రశేఖర్, ఎంపీడీఓ హరినాథ్ గౌడ్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల గౌడ సొసైటీలతో ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో హరితహార కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి 7,500 ఈత మొక్కలను నాటాలని సూచించారు. ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలని కోరారు. ఈత మొక్కలు నాటడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఈత కల్లును అందించేందుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బంగ్లయాదయ్యగౌడ్, ఆయ గ్రామాల గౌడ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ హరినాథ్‌గౌడ్



అంగడిచిట్టంపల్లిలో..

పూజలు ఘనం..

పూడూరు: వాడవాడలా కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రం ఉండ్రాళ్లు, వివిధ రకాల పిండి పదార్థాలుతో నైవేద్యం సమర్పించారు. నిత్యం భజనలతో వినాయకుడిని కొలుస్తున్నారు. యువకులు, మహిళలు మండపాల వద్ద పూజలు నిర్వహించారు. గ్రామాలు భక్తిపాటలతో సందడిగా మారాయి. కార్యక్రమంలో నాయకులు ఘణశ్యాం, వెంకటేశ్వర్‌రెడ్డి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



చన్గోముల్‌లో..

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో





నేనే మంత్రి.. నేనే రాజు: భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
వివేకం: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
జయ జానకి నాయక: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797

సామూహిక సెలవులకు సన్నద్ధం

- ఆయా సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల

పరిగి: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న, సామూహిక సెలవులో వెళతామని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం పరిగి ప్రభుత్వ ఆస్పత్రి ఉద్యోగులు, డాక్టర్లు ఆస్పత్రి ఆవరణలో సామూహిక సెలవు పోస్టర్ విడుదల చేశారు. ఇదే సమయంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పరిగి ఎంఈఓ అంజిలయ్యకు సామూహిక సెలవుకు సంబంధించి నోటీసులు అందజేశారు. వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో సామూహిక సెలవులో పాల్గొంటామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్ పేర్కొన్నారు. వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయానికి వీఆర్వోలందరూ రావాలని కోరారు.



పరిగి: సామూహిక సెలవు పోస్టర్ విడుదల చేస్తున్న వైద్యులు



పరిగి: ఎంఈఓకు సెలవు నోటీసులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పీఆర్‌టీయూ మద్దతు

దోమ: సీపీఎస్ రద్దు కోసం చేపట్టిన సాముహిక సెలవులకు పీఆర్‌టీయూ పూర్తి మద్ధతు ఇస్తుందని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు గిరమోని గోపాల్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని దాదాపూర్, పాలేపల్లి జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలోని సీపీఎస్ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు కోరుతూ ప్రధానోపాధ్యాయులకు సెలవు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు చాలా సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అన్ని శాఖల ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టి నిరసన తెలపాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌నర్సింహులు, చంద్రశేఖర్ రెడ్డి, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

పూడూరు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. బుధవారం కంకల్ ఉపాధ్యాయులు సామూహిక సెలవులు కోరుతూ పాఠశాల హెచ్‌ఎంకు సెలవు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడనున్నాయన్నారు.

ప్రభుత్వం స్పందించి సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భద్రత కోసమే సెప్టెబంర్ 1నుంచి సామూహిక సెలవులు పెడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యూపీఎస్ హెచ్‌ఎం కిష్టయ్య, శేఖర్, రాఘవేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



దోమ: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ..



పూడూరు: కంకల్‌లో హెచ్‌ఎంకు సెలవు పత్రాల అందజేత

న్యూస్ బాక్స్

పెన్షన్ ఇవ్వాలి



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న సర్పంచ్‌లు

దోమ: మాజీ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వం పెన్షన్ అందించాలని మండల మోత్కూర్ మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఈ మేరకు యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నత శ్రేణిలో ఉన్న ఎమ్మెల్యేలకు, పలువురు ప్రజాప్రతినిధులకు జీవితాంతం పెన్షన్ అందిస్తోందని, కాని గ్రామీణ ప్రాంతాల్లో ఉండి ప్రజలకు సేవలందిస్తున్న సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు ఇవ్వక పోవడంతో వారి జీవితం దుర్భరంగా మారుతోందన్నారు. అందుకు ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లనే వెంటనే నిరవేర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంజిలయ్య, శ్రీకాంత్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఏల నూతన కార్యవర్గం ఏర్పాటు

పరిగి: ఫీల్డ్ అసిస్టెంట్లు పరిగి మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. బుధవారం పరిగి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశమైన వారు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పరిగి మండల గౌరవాధ్యక్షుడిగా తమన్నగారి చంద్రశేఖర్, అధ్యక్షుడిగా రాఘవేందర్ రావు, కార్యదర్శిగా స్వామి, ఉపాధ్యక్షుడిగా నర్సింహులు, సంయుక్త కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా రాందాస్, సలహాదారుగా అంజయ్య, సహాయ కోశాధికారిగా మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలి

వికారాబాద్: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు, ఇన్‌చార్జి ఎంపీడీఓ నర్సిములను బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మండల, జిల్లా స్థాయి వారికి టీఏ, డీఏ చెల్లించాలని, బీమా భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు ప్రభావతి, ప్రధాన కార్యదర్శి రవికిరన్, కోశాధికారి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు రమేశ్, మహిళ ఉపాధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి మహబూబ్ అలీ, మహిళా కన్వీనర్ భారతి, నాయకులు మల్లేశం, పాపయ్య తదితరులు ఉన్నారు.

టేకు మొక్కలతో అదనపు ఆదాయం

వికారాబాద్: పొలాల వద్ద టేకు మొక్కలు నాటుకుంటే భవిష్యత్తులో అదనపు ఆదాయం పొందవచ్చని వ్యవసాయ అధికారి వసంత తెలిపారు. రావులపల్లిలో 9 వేల టేకు మొక్కల వేర్లను, కల్కొడలో 11 వేల టేకు మొక్కల వేర్లను బుధవారం ఆమె రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. పొలాల చుట్టూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలని సూచించారు.

బతుకమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా జరగాలి

- మహిళల జాబితా సిద్ధం చేయండి
- జిల్లా అధికారి వరప్రసాద్

కుల్కచర్ల: మండలంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్టు ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్, మండల ప్రత్యేకాధికారి వరప్రసాద్ తెలిపారు. గ్రామాలలోని రేషన్ దుకాణాల వారీగా ఎంత మంది ఉన్నారో జాబితాను సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ఎన్ని రేషన్ దుకాణాలున్నాయి? ఎన్ని తెల్ల రేషన్‌కార్డులు ఉన్నాయి? అందులో ఎంత మంది మహిళలు ఉన్నారు? వారి జాబితాలను సిద్ధం చేసి ఇవ్వాలని తెలిపారు. కులమాతాలకు అతీతంగా ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. పంపిణీ పారదర్శకంగా జరుగాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ శంకర్, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఏఓ పాండు, ఏపీఎం శోభ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి

అధికారుల సమాచారం

పూడూరు మండలం

తహసీల్దార్ కిషన్	7995061184
ఎంపీడీఓ సుధారాణి	9949995473
మండల విద్యాధికారి	9440419580
ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ వరలక్ష్మి	9966348659
ఎంపీడీఓ కార్యాలయ ఈఓపీఆర్డీ జయరాం	9701345071
ఎంపీడీఓ కార్యాలయ జూ.అసిస్టెంట్ అంజయ్య	9951887686
పంచాయత్‌రాజ్ ఏఈ	9440731140
జిల్లా పరిషత్ ఏఈ శ్రీనివాస్	9440544682
వ్యవసాయ అధికారి రామ్మోహన్	7288894665
హార్టి కల్చర్ అధికారి	8374449822
విద్యుత్తు సహాయ ఇంజినీర్ మహవీర్	9440813089
ఆర్‌డబ్ల్యూస్ ఏఈ నర్సింహ	7995660542
మండల ఐకేపీ ఏపీఎం	9849908910
మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9908591060
ఈజీఎస్ ఏపీఓ రాములు	7095512679
చన్గోముల్ ఎస్ఐ ఆంజనేయులు	9885814646
మండల ఎక్సైజ్ ఎస్ఐ ప్రభాకర్	8008310088



కొత్లాపూర్‌లో తాగునీటి ట్యాంకు అపరిశుభ్రంగా మారింది. ట్యాంకు చుట్టూ నాచు పట్టి నీళ్లు కలుషితం అవుతున్నాయి. గేట్‌వాల్వ్ వద్ద మురుగునీరు పైప్‌లైన్లలో చేరుతోంది. అధికారులు, సర్పంచ్ స్పందించాలి.
– బషీరాబాద్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

దారి చూపరా?

- ఇరవయ్యేళ్లుగా బీటీకి నోచుకోని ప్రధాన రహదారి
- మంత్రి దత్తత గ్రామంలో కనీస వసతులు కరువు
- ఇబ్బందుల్లో దుగ్గాపూర్ ప్రజలు



బురదమయంగా దుగ్గాపూర్ ప్రధాన రహదారి

పెద్దేముల్:

ఇరవై ఏళ్ల నుంచి ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా.. తమ గ్రామానికి అవసరమైన కిలోమీటర్ మేర రహదారి.. నిర్మాణానికి నోచుకోవడం లేదని దుగ్గాపూర్‌వాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయాన్ని ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు నివేదించినా ఫలితం లేకుండా పోయిందని చెబుతున్నారు. వివరాలిలా ఉన్నాయి.. పెద్దేముల్ మండలం కొండాపూర్ పంచాయతీ అనుబంధ గ్రామం దుగ్గాపూర్. ఇక్కడ సుమారు 400లకు పైగా జనాభా ఉంది. తాండూరు– హైదరాబాద్ రహదారికి కేవలం కిలోమీటర్ దూరంలో ఉన్న ఈ ఊరికి సరైన రోడ్డు సదుపాయం లేదు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్ రెడ్డి ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నా.. అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉంది. ఎక్కడా చూసినా బీటీ, సీసీ రోడ్లు వేస్తున్నా.. తమ గ్రామానికి ప్రధాన రహదారి లేకపోవడం దారుణమని ప్రజలు మండిపడుతున్నారు. చినుకు పడితే రహదారి చిత్తడిగా మారి ప్రయాణం నరకంగ మారుతోందని చెబుతున్నారు. రాత్రి వేళల్లో ఎక్కడ పడిపోతామో అనే భయంతో నెమ్మదిగా వెళ్తున్నామని పేర్కొంటున్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి, ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

zone guide

నేడు రైతు సంఘాల ఏర్పాటు: టీఆర్‌ఎస్

పెద్దేముల్: పట్టణంలోని మంతిటి పాండయ్య ఫంక్షన్ హాల్లో గురువారం రైతు సమన్వయ సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి దీనికి ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పంపిణీకి సిద్ధంగా టేకు వేర్లు: ఏఓ

యాలాల: రైతులకు పంపిణీ చేసేందుకు టేకు వేర్లను సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులకు పంపిణీ చేసేందుకు సుమారు 30 వేల టేకు వేర్లు సిద్ధంగా ఉంచామన్నారు.

సీపీఎస్ రద్దు పోరాటానికి మద్దతు: పీఆర్టీయూ

యాలాల: సీపీఎస్ రద్దు డిమాండ్‌తో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న సామూహిక సెలవు కార్యక్రమానికి తమ పూర్తి మద్దతు ఇస్తున్నామని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివశంకర్ తెలిపారు. పాతపెన్షన్ విధానికి బదులుగా తెచ్చిన సీపీఎస్‌ను రద్దు చేసేవరకూ పోరాటం చేస్తామన్నారు.

తాండూరులో కూరగాయల ధరలు.. కిలోకు

టమాట	రూ.50	బీన్స్	రూ.50
ఆలుగడ్డ	రూ.20	బీర	రూ.40
దొండ	రూ.50	కాకర	రూ.40
క్యారెట్	రూ.80	వంకాయ	రూ.40
ఉల్లి	రూ.35	చిక్కుడు	రూ.40
పచ్చి మిర్చి	రూ.40	క్యాలీఫ్లవర్	రూ.30
క్యాబేజి	రూ.30	కీర	రూ.40
బెండ	రూ.40	క్యాప్సికం	రూ.60

బషీరాబాద్‌కు 38 సబ్సిడీ యూనిట్లు

ఎంపీడీఓ శెట్టి రవికుమార్

బషీరాబాద్: గిరిజనుల స్వయం ఆర్థిక అభివృద్ధి కోసం.. ఎస్టీ కార్పొరేషన్ నుంచి ప్రభుత్వం బషీరాబాద్ మండలానికి 38 యూనిట్ల సబ్సిడీ రుణాలు మంజూరు చేసిందని ఎంపీడీఓ శెట్టి రవికుమార్ బుధవారం తెలిపారు. దారిద్య్ర రేఖకు దిగువన ఉండి, 21 నుంచి 55 యేళ్ల లోపు ఉన్న వారు దీనికి అర్హులని చెప్పారు. ఇందుకోసం గురువారం (నేడు) నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందులో ట్యాక్సీ కార్లకు రూ.8 లక్షలు, డెయిరీ ఫామ్‌కు రూ.6.50 లక్షలు, ఎడ్ల బండికి రూ.6 లక్షలు, ఫొటో, వీడియోగ్రఫీకి రూ.6 లక్షలు, బ్యాంగిల్ స్టోర్ ఏర్పాటుకు రూ.6 లక్షలు, కూరగాయల దుకాణం ఏర్పాటుకు రూ.5 లక్షలు, డీజే సౌండ్స్‌కు రూ.5 లక్షలు, రెడిమేడ్ దుస్తుల దుకాణానికి రూ.4 లక్షలు, డీటీపీ, జిరాక్స్ సెంటర్‌కు రూ.3 లక్షలు, సెంట్రింగ్, ఆర్‌సీసీ మేకింగ్ కోసం రూ.2 లక్షలు, పాలిచ్చే బర్రెలు రెండింటికి రూ.2 లక్షలు, 21 గొర్రెలకు రూ.2.5 లక్షలు, 11 గొర్రెలకు రూ.1.8 లక్షలు, 21 మేకలకు రూ.2.5 లక్షలు, 11 మేకలకు రూ.1.8 లక్షలు, 500 కోళ్ల పెంపకానికి రూ.2లక్షలు, టెంట్ హౌస్‌కు రూ.2 లక్షల చొప్పున యూనిట్ విలువలను నిర్ధారించినట్లు చెప్పారు. ఇందులో లక్ష వరకు యూనిట్ విలువకు 80 శాతం, రెండు లక్షలు పైబడిన యూనిట్లకు 60 శాతం మేర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని చెప్పారు. మిగతా మొత్తంలో బ్యాంకు రుణం, లబ్ధిదారు వాటతో యూనిట్ విలువగా లెక్కకడుతారని వివరించారు. దీని కోసం దరఖాస్తుదారులు 2107– 18లో తీసిన ఆధాయ ధ్రువీకరణపత్రం, ఎస్టీ కుల ధ్రువీకరణపత్రం, ఆధార్ కార్డులతో జత చేసి సమీపంలోని మీసేవ కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మీసేవలో ఇచ్చే ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓకు అందజేయాలి. గత 5 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా సబ్సిడీ పొందని వారికి మాత్రమే అవకాశమని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వికారాబాద్: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు, ఇన్‌చార్జి ఎంపీడీఓ నర్సిములను బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విద్యుదాఘాతంతో మేకపిల్ల మృతి



పెద్దేముల్: కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఓ మేకపిల్ల విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. ఈ సంఘటన పెద్దేముల్ మండలంలోని మారేపల్లిలో చోటుచేసుకుంది. గ్రామం మధ్యలో కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌తో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని దుస్థితి దాపురించిందని బాధితుడు మహబూబ్‌కు ఆవేదన వ్యక్తంచేశాడు. మేక మృతితో తనకు రూ.5 వేల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు.



మన తాండూరు

సాక్షి వికారాబాద్
గురువారం | ఆగస్టు | 31 | 2017

వెండితెర



వివేకం: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
అర్జున్‌రెడ్డి: శాంత్‌మహల్ 11.00, 2.00, 6.00, 9.00
ఫిదా: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
జయ జానకి నాయక: చంద్ర 11.00, 2.00, 6.00, 9.00

లోకల్ వాయిస్

సకాలంలో రుణాలివ్వాలి



బ్యాంకులు రైతులకు షరతులు లేకుండా పంట రుణాలు ఇవ్వాలి. పట్టా పాసు పుస్తకాల తనఖాతో సకాలంలో రుణాలు మంజూరు చేయాలి. అలా కాకుండా రుణాల మంజూరు కోని లేనిపోని నిబంధనలన్నీ పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు. పంటల సాగు కోసం పెట్టుబడులు లేక ప్రైవేటు వ్యాపారుల వద్ద అప్పులు చేయాల్సి వస్తోంది. బ్యాంకర్లు స్పందించాలి.

- కుర్వ వెంకటయ్య, రైతు, నవల్గ:

ఉపాధి కల్పించాలి



గ్రామాల్లో చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక దుర్భర జీవితాలు గడుపుతున్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతీ, యుకులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి వంద శాతం రాయితీతో స్వయం ఉపాధి కల్పనకు విరివిగా రుణాలు ఇవ్వాలి. తద్వారా యువత స్వయం సమృద్ధి సాధించే వీలుంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిశగా చర్యలు చేపట్టాలి. లేదంటే యువత నిరుత్సాహానికి లోనవుతుంది.

- శ్రీనివాస్, కాశీంపూర్, బషీరాబాద్:

టేకుతో అదనపు ఆదాయం

వికారాబాద్: పొలాల వద్ద టేకు మొక్కలు నాటుకుంటే భవిష్యత్తులో అదనపు ఆదాధాయం పొందవచ్చని వ్యవసాయ అధికారి వసంత తెలిపారు. మండల పరిధిలోని రావులపల్లిలో 9 వేల టేకు మొక్కల వేర్లను, కల్కొడలో 11 వేల టేకు మొక్కల వేర్లను బుధవారం ఆమె రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. వన సంపద తగ్గడంతో వర్షాలు కురవడం లేదని చెప్పారు. పొలాల చుట్టూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. టేకు వేర్లు తీసుకుపోయిన రైతులు తప్పనిసరిగా నాటుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు 30 వేల టేకు మొక్కల్లో ఇప్పటికే 20 వేలు పూర్తి చేసినట్లు ప్రకటించారు.



పంచాయతీ ఎదుట బురద గుంత

గాజీపూర్‌లో ఎటు చూసినా మురుగే దర్శనమిస్తోంది. డ్రైనేజీ కాల్వల నుంచి దుర్వాసన వస్తోంది. పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న గుంతతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దోమలు వ్యాపించి ప్రజల రక్తం పీలుస్తున్నాయి. - పెద్దేముల్:

భక్తిశ్రద్ధలతో గణేశ్ నవరాత్రులు



పూజలో పాల్గొన్న యువకులు



బషీరాబాద్‌లో అన్నదానం

బషీరాబాద్: మండలంలోని పలు మండపాల్లో కొలువైన గణేశుడు 6వ రోజు భక్తుల పూజలందుకున్నాడు. జయంతి కాలనీలో ఏర్పాటు చేసిన మండపంలో లంబోదరుడికి నవాంధ్ది పీఏసీఎస్ డైరెక్టర్ అజయ్ ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. యువజన సంఘం నాయకుడు రాఘవేందర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. మండల కేంద్రంలో వివేకనందా యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. హనుమాన్ మందిరంలో ప్రతిష్ఠించిన గణేషుడి వద్ద రాత్రి వేళలో భక్తులు భజనలు చేశారు.

36 వేల మందికి బతుకమ్మ చీరలు



సమస్యలు వివరిస్తున్న రేషన్ డీలర్లు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాములు

తాండూరు: దసరా పండుగ సందర్భంగా నిరుపేద మహిళలకు 36,082 బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ రాములు తెలిపారు. మండల పరిషత్‌లోని ఠాగూర్ హాల్‌లో ఈ మేరకు బుధవారం రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ప్రతీ గ్రామంలో రేషన్ డీలర్ ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతామన్నారు. ఇందుకోసం గ్రామ సంఘం సభ్యురాలు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్ఏలతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తాండూరు పట్టణంలో 19,793, గ్రామీణ ప్రాంతాల్లో 16289 చీరలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమం చేపట్టబోతున్నట్లు వివరించారు. ఎంపీడీఓ జగన్మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్, మేనేజర్ రాములు ఉన్నారు.

రేషన్ డీలర్ల ఆందోళన..

చీరల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో రేషన్ డీలర్లు ఆందోళన చేపట్టారు. ప్రతి నెల తాము సరఫరా చేస్తున్న రేషన్ సరుకులలో కమీషన్ నామమాత్రంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోగా, అదనంగా చీరల పంపిణీలో భాగస్వామ్యం చేయడం సరికాదని మండిపడ్డారు. సమస్య ఉంటే రాతపూర్వకంగా తెలియజేయాలని తహసీల్దార్ సూచించారు.

న్యూస్ బాక్స్

సీపీఎస్ రద్దయ్యే వరకూ పోరాటం



ఎంఈఓకు సెలవుపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

యాలాల: సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలయ్యే వరకూ పోరాటం చేస్తామని పీఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి అన్నారు. ఆ శాఖ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులు.. సామూహిక సెలవుపత్రాన్ని ఎంఈఓ సుధాకర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న చేపట్టనున్న సామూహిక సెలవుకు ఉపాధ్యాయులు మద్దతు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుకర్‌రెడ్డి, శివశంకర్, పరమేష్, షేక్ అహ్మద్, రాఘవేందర్‌జోషి తదితరులు ఉన్నారు.

సామూహిక సెలవులో ఉపాధ్యాయులు



హెచ్‌ఎంకు సెలవు పత్రాలు అందజేస్తున్న టీచర్లు

బషీరాబాద్: వికారాబాద్‌లో జరిగే నిరసన కార్యక్రమానికి సెలవు మంజూరు చేయాలని బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్లు హెచ్‌ఎం నర్సప్పకు సామూహిక సెలవు పత్రాలను అందజేశారు. సీపీఎస్ రద్దయ్యేవరకూ పోరాటం చేస్తామని టీచర్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవికాంత్, చంద్రశేఖర్, ముశవీర్, శ్రీనివాస్, నాగరాజ్, గోపాల్, రూపారాణి, కవితానందిని, రాములు, ఉదయ్‌శంకర్, గోపాల్, అంజిలయ్య, శివరాజ్, సత్తయ్య, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పానాదిని బాగు చేయాలి



బురద మయంగా మారిన దారి

బషీరాబాద్: నవల్గా గేటు నుంచి పొలాలకు వెళ్లే పానాదిని బాగు చేయాలని రైతులు కోరుతున్నారు. పొలాలకు వెళ్లాలంటే ఈ దారి మీదుగానే వెళ్లాలని, అయితే వర్షాలకు రోడ్డు మొత్తం బురదమయంగా మారిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ రోడ్డుపై కనీసం నడిచేందుకు కూడా వీలు కావడం లేదంటున్నారు. పానాదికి ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు.

హలో సాక్షి..
వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600

సాక్షి వికారాబాద్
గురువారం | ఆగస్టు | 31 | 2017
మన వికారాబాద్

పొదలతో ప్రమాదం



వికారాబాద్ అర్బన్: పట్టణంలోని రైల్వే బ్రిడ్జిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బ్రిడ్జిపై రెండు మూల మలుపుల వద్ద చెట్లు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి వాహనాల రాకపోకలు కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి పొదలను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

రోడ్డు నిర్మాణానికి సర్వే

ధర్మాపూర్‌లో అధికారుల పర్యటన

ధారూరు: మండలంలోని ధర్మాపూర్ గ్రామం నుంచి వికారాబాద్ మండలం పీలారం గ్రామ దారిలో రోడ్డు నిర్మాణానికి బుధవారం సర్వే చేపట్టారు. రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సంజీవరావు రూ.5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లనందు తెలిపారు. వాటర్ ట్యాంకు నుంచి చంద్రయ్య పొలం వరకు సర్వేయర్ భాగ్యవతి సర్వే చేశారు. 500 మీటర్లు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వివరించారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామస్తులకు వికారాబాద్ వెళ్లడానికి 5 కిలోమీటర్ల దూరభారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ధర్మాపూర్‌లో రోడ్డు నిర్మాణం కోసం సర్వే చేస్తున్న సర్వేయర్ భాగ్యవతి

కార్మికులను క్రమబద్ధీకరించాలి



మర్పల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

వికారాబాద్:

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు, ఇన్‌చార్జి ఎంపీడీఓ నర్సిములను బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మండల, జిల్లా స్థాయి వారికి టీఏ, డీఏ చెల్లించాలని, బీమా భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు ప్రభావతి, ప్రధాన కార్యదర్శి రవికిరన్, కోశాధికారి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు రమేశ్, మహిళ ఉపాధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి మహబూబ్ అలీ, మహిళా కన్వీనర్ భారతి, నాయకులు మల్లేశం, పాపయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి విద్యార్థికి రుబెల్లా టీకాలు వేయించాలి

వికారాబాద్ అర్బన్: ప్రతి విద్యార్థికి రుబెల్లా టీకాలు వేయించాలని ఎస్ఎంసీ చైర్మన్ల సంఘం మండల అధ్యక్షుడు సీహెచ్. పాండు అన్నారు. మండల పరిధిలోని ద్యాచారం గ్రామ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేయించారు. రుబెల్లా టీకాలు వేయించడంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, పలు రకాలు రోగాలకు దూరంగా ఉంటారని తెలిపారు. 50 మంది విద్యార్థులకు టీకాలు వేశారు.

న్యూస్ బాక్స్

విద్యార్థులకు మొక్కల పంపిణీ



ధన్నారంలో మొక్కలు పంపిణీ చేస్తున్న హెచ్ఎం పాండు

అనంతగిరి: వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూర్, ధన్నారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారికి ఒక మొక్కలో భాగంగా బుధవారం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. సిద్దులూర్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, ధన్నారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పాండు, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి మొక్కలు అందించారు.

టేకు మొక్కలతో అదనపు ఆదాయం

వికారాబాద్: పొలాల వద్ద టేకు మొక్కలు నాటుకుంటే భవిష్యత్తులో అదనపు ఆదాధాయం పొందవచ్చని వ్యవసాయ అధికారి వసంత తెలిపారు. మండల పరిధిలోని రావులపల్లిలో 9 వేల టేకు మొక్కల వేర్లను, కల్కొడలో 11 వేల టేకు మొక్కల వేర్లను బుధవారం ఆమె రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. వన సంపద తగ్గడంతో వర్షాలు కురవడం లేదని చెప్పారు. పొలాల చుట్టూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని సూచించారు. టేకు వేర్లు తీసుకుపోయిన రైతులు తప్పనిసరిగా నాటుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు 30 వేల టేకు మొక్కల్లో ఇప్పటికే 20 వేలు పూర్తిచేసినట్లు ప్రకటించారు. ఇక మరో 10 వేల మొక్కలు దామస్తాపూర్, బూచన్‌పల్లి గ్రామాల రైతులకు రెండు రోజుల్లో పంపిణీ చేస్తామన్నారు.



వెండితెర



నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : (వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30



పాఠశాలలో మాక్ ఎన్నికలు

బంట్వారం (కోట్‌పల్లి): మండల పరిధిలోని మోత్కుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు మాక్ ఎన్నిక చేపట్టారు. ఓటు హక్కు వినియోగంపై సాధారణ ఎన్నికల మాదిరిగానే నిర్వహించారు. మధ్యాహ్న భోజనం, పచ్చదనం–పరిశుభ్రత, క్రీడలు, క్విజ్ నియోజకవర్గాల పేరుతో పలువురు విద్యార్థులు అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచారు.

Zone Guide

బతుకమ్మ చీరలను పకడ్బందీగా పంపిణీ చేయాలి

ధారూరు: బతుకమ్మ చీరలను డీలర్లు తమ రేషన్ దుకాణాల్లో భద్రంగా ఉంచాలని తహసీల్దార్ గాయత్రి సూచించాచారు. మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం వీఆర్ఓలు, రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. బతుకమ్మ చీరలపై ఆమెతో చర్చించారు. మండలానికి 12,935 బతుకమ్మ చీరలు రానున్నాయని, వీటిని రేషన్ దుకాణాలకు పంపిస్తారని వివరించారు. ఈ చీరలను వర్షాలకు తడిసిపోకుండా, ఎలుకలు, పందికొక్కులు పాడుచేయకుండా డీలర్లు వాటిని దుకాణాల్లో జాగ్రత్తగా భద్రపర్చాలని ఆదేశించారు. వచ్చే నెల 10 నుంచి 15వ తేదీ వరకు ఈ చీరలు వస్తాయని, 18న పంపిణీ చేయాల్సి ఉంటుందని చెప్పారు. రేషన్ కార్డుల జాబితాలో శాశ్వతంగా వలస వెళ్లిన, చనిపోయిన వారి వివరాలను ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఐటీడీఏ తహసీల్దార్ భీమయ్యగౌడ్, ఆర్ఐ యాదయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ రాములు పాల్గొన్నారు.

సీడీపీఓను కలిసిన అంగన్‌వాడీ కార్యకర్తలు

అనంతగిరి: తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం సీడీపీఓకు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ టీచర్స్‌కు రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్ కింద రూ.10 లక్షలు, పింఛన్ నెలకు రూ.6 వేలు, హెల్పర్లకు రూ.5 లక్షలు, నెలకు రూ.3 వేల చొప్పున ఇవ్వాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించేందాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు భారతి, ఇందిర, శారద, లక్ష్మి, గిరిజ, వెంకటమ్మ, శ్యామల, స్వరూప, లలితప్రభ తదితరులు ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ధారూరు: బాలల రక్షణ, సంరక్షణకు అధికారులు సమన్వయంగా పనిచేయాలని తహసీల్దార్ గాయత్రి పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల చైల్డ్‌లైన్ సలహామండలి బోర్డు సమావేశ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చైల్డ్‌లైన్ 1098కు గతేడాది 112 కేసులు వచ్చాయని గుర్తు చేశారు. వీటిలో ఎక్కువగా బాల్య వివాహాలు, బాల కార్మికుల కేసులున్నాయని తెలిపారు. వీటి నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నెల్లి జనార్దన్, చైల్డ్‌లైన్ 1098 జిల్లా వెంకటేశ్, ఎంపీడీఓ సబిత, ఎంఈఓ బాబూసింగ్, ఏఎస్ఐ అంజయ్య, వైద్యాధికారి మాధవి, ఏపీఎం దేవయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిర, బాలుర వసతిగృహం వార్డెన్ రాములు, చైల్డ్‌లైన్ ప్రతినిధులు రామేశ్వర్, సంజమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ గాయత్రి

‘పాత పింఛన్’ను పునరుద్ధరించాలి

వికారాబాద్: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలుచేయాలని బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యదర్శి రమేశ్ మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని పోరాటం చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. మరోసారి ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు ఉద్యోగ సంఘాలు సిద్ధమవుతున్నాయని రు. సెప్టెంబర్ 1వ తేదీ జిల్లాస్థాయిలో చేపట్టే నిరసన ఉంటుందన్నాడు. మద్దతు తెలిపేందుకు వినతిపత్రం ఇచ్చామన్నారు.



వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

బురదమయం..

పలు కాలనీల్లో దెబ్బతిన్న రహదారులు

వికారాబాద్ అర్బన్: పట్టణంలోని సాకేత్‌నగర్, కమలానగర్ కాలనీల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్లన్నీ బురదగా మారి కనీసం మనుషులు నడవటానికి వీలు లేకుండా తయారవుతున్నాయి. ఈ రెండు కాలనీల్లో రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. కాలనీలోకి రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాలనీలలో ఎక్కడ చూసినా బురదతో కూడిన రోడ్లు దర్శనమిస్తున్నాయి. వినాయక ఉత్సవాల సందర్భంగా కూడా పనులు చేపట్టలేదు. బురదమయంగా రోడ్లు మారడంతో పారిశుద్ధ్య సమస్య తలెత్తింది.



కమలానగర్‌లోని నడి రోడ్డులో నిల్చిన వర్షం నీరు



సాకేత్ నగర్‌లోని ఓ రోడ్డు బురదగా మారిన దృశ్యం



సాకేత్ నగర్‌లోని ఓ రోడ్డు దుస్థితి

పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నవాబుపేట: మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో బుధవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శివకుమార్, మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరహరి, ఉపాధ్యాయులు బాలయ్య, జనార్దన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, సంజీవ్, సురేశ్ ఉన్నారు.

కోట్‌పల్లి మండల కార్యవర్గం ఎన్నిక


బంట్వారం (కోట్‌పల్లి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు. సంఘం కోట్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం బుధవారం కోట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కడియాల చంద్రశేఖర్, రామకృష్ణారెడ్డి, నర్సింహులు, రామిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పీఆర్‌టీయూ కోట్‌పల్లి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా విశ్వంపంతులు, అసోసియేట్ అధ్యక్షుడిగా జనార్దన్‌రెడ్డి, కార్యదర్శిగా అనంతపద్మనాభరావు ఎన్నికయ్యారు.

1న సామూహిక సెలవు ప్రకటించాలి

ధారూరు: సెప్టెంబర్ 1వ తేదీన ఉపాధ్యాయులందరికీ సామూహిక సెలవు మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో బుధవారం ఎంఈఓ బాబూసింగ్‌కు వినతిపత్రం అందించారు. మండలంలోని 62 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులంతా ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సామూహిక సెలవులో ఉపాధ్యాయులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సతీశ్‌కుమార్, టీఎస్‌సీపీఎస్ఈఏ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.



నవాబుపేట: సభ్యత్వం ఇస్తున్న నాయకులు



ధారూరు: ఎంఈఓకు వినతిపత్రం స్తున్నహెచ్‌ఎంలు